# జనవాహిని



8లో పారిస్‌లో మెరిసిన ఐశ్వర్యరాయ్

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -21 | మంగళవారం 3-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




2లో

## మహిళలను అవమానించడం నేరం

- ప్రతి మహిళకు గౌరవం దక్కాలి
- బండారు వ్యాఖ్యలను బట్టి పెంపకం
- ఎలాంటిదో అర్థమవుతోంది
- గాడ్సే కంటే ఘోరమైన వ్యక్తి బాబు
- సన్యాసీ, సన్యాసీ కలిస్తే బూడిద రాలుతుంది
- మంత్రి ఆర్‌కే రోజా ధ్వజం

## దళిత బంధుతో దళితుల జీవితాల్లో ఆర్థిక మార్పులు

- కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం
- 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందించడం సంతోషంగా ఉంది
- మురుగును తరలించే వాహనాలను ప్రారంభించిన మంత్రి కెటిఆర్



## కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

- గ్యారెంటీ పథకాలతో బిఆర్ఎస్‌లో వణుకు
- ఉచిత బియ్యం..ఉచిత సిలిండర్లకు సిద్దంగా బిఆర్ఎస్
- త్వరలోనే మేనిఫెస్టో ప్రకటిస్తాం అన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్2 **జనవాహిని** కాంగ్రెస్ జోరు ఆపడం ఎవరి తరం కాదని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీభవన్ లో సోమ వారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. బిఆర్ఎస్ పని అయిపోయింది.. ఆ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థతి లేదని ఆయన చెప్పారు. ఓటమి భయంతో రైతులకు పింఛన్, ప్రజలకు ఉచిత సిలిండర్లు, సన్న బియ్యం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారని తెలిపారు.బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కొంతమంది ముఖ్య నేతలు



కాంగ్రెస్ లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రేవంత్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖామని, ఆ పార్టీకి 25 సీట్లు కూడా

మిగతా 2లో

## మా కుటుంబాన్ని జైల్లో పెట్టాలన్న కుట్ర



### మా పోరాటం రాష్ట్ర ప్రజల కోసమే - దీక్షను విరమించిన సందర్భంగా భువనేశ్వరి

రాజమండ్రి,అక్టోబర్ 2 **జనవాహిని** మా కుటుంబాన్ని జైలులో పెట్టాలన్నదే వైసీపీ నేతల ఆలోచన అని నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం నాడు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షను విరమించిన సందర్భంగా భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు కోసమో.. మా కుటుంబం కోసమో కాదు.. రాష్ట్ర ప్రజల క్షేమం కోసమే ఈ సత్యాగ్రహ దీక్ష చేపట్టామని అన్నారు. మహాత్మాగాంధీ లాంటి వారికే జైలు జీవితం తప్పలేదు. ఏనాడు మా కుటుంబంపై అవినీతి ఆరోపణలు లేవు. మేం ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలుకి

## టిడిపి చీలిపోవడం ఖాయం

అమరావతి,అక్టోబర్2: **జనవాహిని**,తెలుగుదేశం పార్టీపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. వరుస ట్వీట్లతో విరుచుపడ్డారు. టీడీపీ అధ్యక్షుడు అవినీతి కేసులో జైలుకు వెళ్లినా... ఆ పార్టీ నేతలు పెద్దగా పట్టించుకోవడంలేదంటూ ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. ఈ పరిస్థితి ఆ పార్టీలోకి దయనీయస్థితికి అద్దం పడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. తెలుగుదేశం పార్టీ రెండు, మూడు ముక్కలుగా చీలిపోయేందుకు రెడీగా ఉందంటూ ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. 40 సంవత్సరాలుగా టీడీపీకి మద్దతిస్తున్న బలమైన వ్యాపార వర్గంలో



పునరాలోచన



2లో

## దోపిడీ చేసి జైలుకెళ్లి దీక్షలా

- ఎపిలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాల
- నిస్సిగ్గుగా గాంధీ జయంతి రోజున బాబు నిరాహార దీక్ష
- మార్క్స్, గాంధీ సిద్ధాంతాలు చదివి సీఎం జగన్ పాలన
- టిడిపి నేతల తీరుపై మండిపడ్డ సజ్జల

# మాది బరాబర్ కుటుంబ పాలనే

- దమ్ముంటే కోమటిరెడ్డి సూర్యాపేటలో పోటీ చేయాలి
- కరెంట్ తీగలు పట్టుకుంటే ఉందో లేదో తెలుస్తుంది
- తెలంగాణ యావత్తు కెసిఆర్ కుటుంబమే
- మాది గాంధీ వారసత్వం..మోడీది గాడ్సే వారసత్వం
- సూర్యాపేట ఐటి టవర్స్ ప్రారంభంలో మంత్రి కెటిఆర్





సూర్యాపేట,అక్టోబర్2 **జనవాహిని** కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. ఎవరికి డిపాజిట్ రాదో తెలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సవాల్ చేస్తున్నాని అన్నారు. ఎంతమంది వచ్చినా సరే.. బస్సులు మావే.. ఖర్చులు మావే.. ఏం టైమ్‌కు పోయినా ఓకే. కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుంది. కరెంటు ఉందో లేదో అంటూ వ్యాఖ్యలు చేశారు. వారంటీ లేని గ్యారంటీలు కాంగ్రెస్ పార్టీవి. ఆరు దశబ్దాలు పాలించినా ఏమీ చేయ కుండా మళ్లీ ఆరు గ్యారంటీలా అంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు .మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో దొరికి ఎమ్మెల్యే సీట్లు అమ్ముకునే వారి మాటలు నమ్మొద్దు.

ప్రధాని మోడీ అన్నట్టుగానే మాది కుటుంబ పాలనే. అద్భుతాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీది వారసత్వ రాజకీయమే. మాది మహాత్మాగాంధీ వారసత్వం.. మోడీదీ గాంధీని చంపిన గాడ్సే వారసత్వం. మంత్రి జగదీష్ రెడ్డి చేసిన సేవ, అభివద్ధికి 50 వేల మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. తొమ్మిదేళ్లలో సూర్యాపేటలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏనాడూ కరెంట్ సక్కగా ఇవ్వలేదని విమర్శించారు. ఐటీ హబ్‌లో మహాత్మ గాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కెటిఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కెటిఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కరెంట్, మంచినీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ఇప్పుడు మాటలు చెబుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకే

వారంటీ లేదని, ఇప్పుడు ఎలా గ్యారంటీలు ఇస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.200 పెన్షన్

## దేశంలో కుల గణన చాలా ముఖ్యం

- జాతీయ స్థాయిలో కసరత్తు చేయాలి
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



2లో



## వారి కలలను నెరవేర్చేందుక కృషి చేద్దాం

న్యూఢిల్లీ,అక్టోబర్2 **జనవాహిని**బాపు బోధనలు ప్రతి ఒక్కరి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉన్నాయి.. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కృషి చేద్దాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆయనకు నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 7.30 గంటలకు రాజ్‌ఘాట్‌కు చేరుకుని బాపు సమాధి వద్ద నివాళులు అర్పించారు. అంతకుముందు.. ప్రధాని మోడీ గాంధీ జయంతిని పురస్కరించుకుని ట్వీట్ చేశారు. "గాంధీ జయంతి ప్రత్యేక సందర్భంలో నేను మహాత్మా గాంధీకి నమస్కరిస్తున్నాను. ఆయన నిత్య బోధనలు మన మార్గాన్ని ప్రకాశింపజేస్తూనే ఉన్నాయి. మహాత్మా గాంధీ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఐక్యత, కరుణ స్ఫూర్తిని మరింత ముందుకు



## కరోనా వ్యాక్సిన్ సృష్టికర్తలకు నోబెల్ పురస్కారం

- డా.కాటలిన్ కరికో, డా.డ్రూ
- వీస్‌మన్‌లకు నోబెల్ బహుమతి
- కరోనా కట్టడిలో ఎమ్ఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల కీలక పాత్ర
- గ్రహీతలకు భారత కరెన్సీ ప్రకారం రూ.7.58 కోట్లు

2లో

## టిడిపి చీలిపోవడం ఖాయం

(మొదటి పేజి (తరువాయి)

దోపిడీలను తామెందుకు సమర్థించాలని ఆ వ్యాపార వర్గంలో ఆలోచన మొదలైందంటూ ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. సిల్క్ స్కామ్‌లో అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు... నీతిమంతుడంటున్న ఆయన కుటుంబసభ్యులు, టీడీపీ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు విజయసాయిరెడ్డి. ప్రజల సొమ్ము దోచుకోవాల్సి అవసరం తమకు లేదన్న నారా భువనేశ్వరి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. రెండు ఎకరాల ఆసామి.. హెరిటేజ్ ఎలా స్థాపించారో ప్రజలందరికీ తెలుసంటూ ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. తమ కంపెనీలో రెండు శాతం షేర్లు అమ్మితే 400 కోట్లు వస్తాయని.. అవినీతికి పాల్పడే ఖర్మ తమకేంటి అంటూ నారా భువనేశ్వరి అన్న అంటున్నారని... ఆమె వ్యాఖ్యలను నమ్మేదెవరు అని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. చంద్రబాబు మ్యానిప్యులేటివ్ స్కిల్స్, తమ మనుషులను వ్యవస్థల్లోకి జొరబెట్టింది ప్రజా సేవకోసమనా అంటూ ప్రశ్నించారు. అటు చంద్రబాబు, ఇటు నారా లోకేష్... అవినీతి కేసుల్లో ఇరుక్కోవడంతో... ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న వ్యాపార వర్గంలో పునరాలోచన మొదలైందంటూ విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

## మా కుటుంబాన్ని జైల్లో పెట్టాలన్న కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

వెళ్లారు. ప్రజలకు సేవ చేయాడానికి చంద్రబాబు నిత్యం పరితపించారు. చంద్రబాబు నీతిగా బతికారు. మా తండ్రి ఎన్టీఆర్ నీతిగా బతకటం నేర్పారు. చంద్రబాబు జైలులో, లోకేష్ డిల్లీలో, నేను బ్రాహ్మణి రాజమండ్రిలో ఉన్నాం. ఇలాంటి రోజు మా కుటుంబానికి వస్తుందనే అనుకోలేదు. చంద్రబాబు ఎప్పుడూ పోలవరం, అమరావతి కోసమే ఆలోచించేవారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు ఎన్నో కలలు కన్నారు. మమ్మల్ని అరెస్ట్ చేసి జైలులో పెట్టినా మా పిల్లలైన కార్యకర్తలు పార్టీని ముందుకు తీసుకువెళ్లి నడిపిస్తారు. మేం నలుగురం నాలుగు దిక్కల్లో ఉండిపోయాం. చంద్రబాబు మీద నమ్మకంతో హైదరాబాద్‌లో.. బిల్ క్లింటన్, బిల్ గేట్స్ పెట్టుబడులు పెట్టారని భువనేశ్వరి పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ అయిన చంద్రబాబు.. రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. 23 రోజులుగా ఆయన జైల్లోనే ఉన్నారు. మరోవైపు... ఆయనపై కేసు కొట్టించేయాలని చంద్రబాబు తరపు లాయర్లు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఏసీబీ కోర్టులో, ఏపీ హైకోర్టులో వీలుకాకపోవడంతో.. సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. మంగళవారం ఈ పిటిషన్ అత్యున్నత ధర్మాసనం ముందుకు రానుంది చంద్రబాబు క్వాష్ పిటిషన్. మరోవైపు.. చంద్రబాబుకు, ఆయన తనయుడు లోకేష్‌కు బెయిల్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు లాయర్లు. కోర్టుల్లో పిటిషన్ల మీద పిటిషన్లు వేస్తున్నారు. ఇక.. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో రెండు రోజుల క్రితం నారా లోకేష్‌కు కూడా నోటీసులు ఇచ్చారు ఏపీ సీఐడీ అధికారులు. 4వ తేదీ విచారణకు రావాలని ఆదేశించారు.

## దేశంలో కుల గణన చాలా ముఖ్యం

న్యూఢిల్లీ,అక్టోబర్2 దేశంలో తొలిసారిగా బీహార్ రాష్ట్రం కులాల వారీగా సర్వే చేసింది. కుల గణన ఫలితాలను ఈ రోజు వెల్లడించింది. నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం చేసిన ఈ పనిని కాంగ్రెస్ స్వాగతించింది. సామాజిక న్యాయం చేయడానికి, సామాజిక సాధికారత కోసం జాతీయ స్థాయిలో ఇలాంటి కసరత్తు చేయాలని కేంద్రాన్ని కోరింది. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీహార్ లో 84 శాతం మంది ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఉన్నట్లు తేల్చింది.

వారి జనాభా ప్రకారం వారి వాటా ఉంటుందని కులగణన రుజువు చేసిందని ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని 90 మంది కార్యదర్శుల్లో కేవలం మగ్గురు మాత్రమే ఓబీసీలు ఉన్నారని, భారత బడ్జెట్ లో కేవలం 5 శాతం మాత్రమే కేటాయించబడుతోందని,

కాబట్టి దేశంలో కుల గణన చాలా ముఖ్యమని హిందీలో ట్వీట్ చేశారు.

కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం జనాభా గణన చేపట్టిందని అయితే దాని ఫలితాలను మోడీ ప్రభుత్వం వెల్లడించలేదని కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. మోడీ ప్రభుత్వం కులగణన చేపట్టకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ వర్గానికి హక్కు కల్పించేలా కుల గణణ చేపడతామని కాంగ్రెస్ వెల్లడించింది.

# మాది బరాబర్ కుటుంబ పాలనే

మాది బరాబర్ కుటుంబ పాలనే ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. ఎంఎల్ఏ టిక్కెట్లు అమ్ముకుంటున్నోడు రేపు రాష్టాన్ని అమ్మరా? అని నిలదీశారు. మాది గాంధీ వారసత్వం.. బిజెపిది గాడ్సే వారసత్వం అని విమర్శలు గుప్పించారు. ప్రధాని పాలమూరుకు వచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ ధ్వజమెత్తారు. మాట్లాడితే చేతగాని మాటలు. కేసీఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్నాడు. బరాబర్ కుటుంబ పాలనే అందులో అనుమానమే లేదు. ఎందుకంటే.. కేసీఆర్ 4 కోట్ల మందికి కుటుంబ పెద్ద. 70 లక్షల మంది రైతులకు, వారి కుటుంబాలకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్నాడు. 5 లక్షల మంది దివ్యాంగులకు నెలకు రూ. 4 వేలు పెన్షన్లు ఇచ్చి ఆసరాగా నిలబడి ఊతకర్ర అయ్యారు. 13 లక్షల మంది ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి కింద లక్షా నూట పదహారు ఇచ్చి మేనమామ అయ్యారు. కేసీఆర్ కిట్ ఇచ్చి అన్నగా నిలబడ్డాడు. దళితబంధు ఇచ్చి దళితులను ఆదుకుంటున్నారు. ఇన్ని రకాలుగా అండగా నిలబడ్డ కేసీఆర్‌ది కుటుంబ పాలనే. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలది వసుదైక కుటుంబం. ఈ కుటుంబానికి కేసీఆర్‌నే పెద్ద. ఇందులో నాకెలాంటి అనుమానం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాణి రుద్రమ్మ రాజసంతో వెలిగిన కాకతీయుల వారసత్వం మాది. మాకున్నది తెలంగాణ తెగువ.. తెలంగాణ పౌరుషం. రాణి రుద్రమ్మ వారసత్వం కాబట్టే.. గొలుసుకట్టు చెరువులు అభివృద్ధి చేసుకున్నాం. గొప్ప గొప్ప ఆలయాలు.. యాదాద్రి వంటి ఆలయాలను కట్టుకున్నాం. ఆనాడు కాకతీయులు చేసిన పనిని ఈనాడు మళ్లీ కేసీఆర్ చేస్తున్నారు. ఆదివాసీ యోధుడు కుమ్రం భీం వారసత్వం మాది. అందుకే ఆనాడు కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అంటే.. ఈ రోజు అదే జల్ జంగల్ జమీన్ నినాదాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌ది. పక్కా మాది కుమ్రం భీం వారసత్వమే. బహుజన వీరుడు సర్వాయి పాపన్న వారసత్వం మాది. శ్రీకాంతాచారి ఆశయాల వారసత్వం మాది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాన్ని ఇవాళ విధానంగా మార్చుకొని, సమర్థవంతంగా అమలు చేస్తున్న రాజకీయ వారసత్వం మాది. నా తెలంగాణ తల్లి కంజాత వల్లి అని చెప్పిన దాశరథి, కాళోజీల సాంస్కృతిక వారసత్వం మాది. తల్లి తెలంగాణకు జన్మనిచ్చి, అస్థిత్వాన్ని ఆకాశమంత ఎత్తుకు నిలబెట్టిన తనయుడి ప్రభుత్వం, వారసత్వం, కేసీఆర్ నాయకత్వం మా సొంతం అని కేటీఆర్ ఉద్ఘాటించారు. మా మీద మాట్లాడే మోదీది ఏ వారసత్వం అని కేటీఆర్ ప్రశ్నించారు.

# దోపిడీ చేసి జైలుకెళ్లి దీక్షలా

అమరావతి,అక్టోబర్2 మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చిగా దోపిడీ చేసి జైలుకు వెళ్లారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బలమైన సాక్ష్యాలు ఉండడంతో కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని, నిస్సిగ్గుగా గాంధీ జయంతి రోజున బాబు నిరాహార దీక్ష చేస్తానంటున్నారని, మండిపడ్డారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రజల కోసం ఏదైనా చేశారంటే అర్థం చేసుకోవచ్చని, కోర్టు నిజాలు నమ్మి రిమాండ్‌కు పంపితే నిరాహార దీక్షం చేయమేంటని సజ్జల ప్రశ్నించారు. ఎపిలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలని సూచించారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి నిశబ్ధ విప్లవాన్ని తీసుకొచ్చారని ప్రశంసించారు. కారల్ మార్క్స్, మహాత్మ గాంధీ స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. మార్క్స్, గాంధీ సిద్ధాంతాలు చదివి సీఎం జగన్ పాలన చేస్తున్నారని అదే స్ఫూర్తితో సిఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ లో కింది స్థాయి నుంచి మార్పులు తీసుకుని వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దానిలో భాగంగా రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నామని తెలిపారు. ఫలితాలు ఎలా ఉన్నాయో అందరికీ అర్థం అవుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సురక్షా క్యాంపైన్ ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ తయారు అవుతోందని ఆయన అన్నారు.

టిడిపి చేపట్టిన 'సత్యమేవా జయతే'దీక్షపై ఆయన మండిపడ్డారు. చంద్రబాబు దోపిడీ చేసి జైలుకు వెళ్లారని బలమైన సాక్ష్యాలు

ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ విధించిందని తెలిపారు. అయితే దోపిడీ చేసి జైలుకు వెళ్లి దీక్షలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

# తెలుగుదేశం నేతల ఒకరోజు దీక్ష

(మొదటి పేజి (తరువాయి)

వీరి దీక్షలకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు దీక్షలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలు కొనసాగాయి. ఇందులో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఢిల్లీలో ఒక రోజు నిరాహార దీక్షను మొదలుపెట్టారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు, బయట నారా భువనేశ్వరిలు చేపట్టిన దీక్షలకు మద్దతుగా ఢిల్లీలో యువనేత నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు వెళ్లే ముందు స్వాతంత్య్ర సమరయోధుడు, దివంగత ప్రధాన మంత్రి లాల్ బహూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళి అర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి.. నిష్కళంక, నిస్వార్థ ప్రజాసేవకులు అని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి పాటుపడతామని నారా లోకేశ్ అన్నారు. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ నివాసంలో లోకేశ్ దీక్షకు మద్దతు

తెలిపేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలి వచ్చారు. దీక్షలో టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. సత్యమేవ జయతే దీక్షలో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత నిరసన దీక్ష చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అనంతపురం సిండికేట్ నగర్‌లో సునీత దీక్షకు దిగారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ... న్యాయం జైల్లో ఉందని.. అన్యాయం యధేచ్ఛగా బయట తిరుగుతోందని విమర్శించారు. లక్ష కోట్లు అవినీతి చేసి పదేళ్లుగా బెయిల్ పై తిరుగుతున్న వ్యక్తి జగన్ అని అన్నారు. ఏ తప్పు చేయకున్నా జైలులో చంద్రబాబును హింసి స్తున్నారని మండిపడ్డారు. బాబాయ్‌ను

హత్య చేసిన వ్యక్తిని సీబీఐ అరెస్టు చేయలేకపోయిందన్నారు. ఒక వ్యక్తి అవినీతి చేసి బయట తిరుగుతున్నాడు..

ఇంకో వ్యక్తి బాబా య్‌ను చంపి తప్పించుకుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. గతంలో చంద్రబాబు వ్యవస్థల్ని మేనేజ్ చేశారని అన్నారని.. ఇప్పుడు వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేస్తున్నారు.. ప్రజలే అర్థం చేసుకోవాలి అని పరిటాల సునీత పేర్కొన్నారు.

# దళిత బంధుతో దళితుల జీవితాల్లో ఆర్థిక మార్పులు

హైదరాబాద్,అక్టోబర్2 ప్రతి దళిత కుటుంబానికి లాభం చేకూర్చే విధంగా దళితబంధు అందజేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. దళితుల ఉద్ధరణ కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. దమ్మున్న నాయకులతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ తీరంలోని అంబేద్కర్ విగ్రహం మురుగు వాహనాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. లబ్ధిదారులకు వాహనాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందించారు. అనంతరం మాట్లాడుతూ.. దళితబంధు అందాల్సిన వారు ఇంకా లక్షల్లో ఉన్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. భవిష్యత్‌లో అర్హులైన అందరికీ దళితబంధు సాయం అందిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం కార్మికులను కడుపులో పెట్టుకుని చూసుకుం టున్నదని తెలిపారు. గాంధీజీ ఆలోచనలతో స్వచ్ఛ హైదరాబాద్, పట్టణ, పల్లె ప్రగతి కార్య క్రమాలను చేపడుతున్నామన్నారు. దేశంలో ఎవరూ చెప్పని విధంగా సఫాయి అన్న నీకు సలా అని సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు

. గాంధీ జయంతి సందర్భంగా 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందించడం సంతోషంగా ఉందన్నారు. వీటికో రూ.కోటికిపైగా నిధులు ఖర్చు చేశామని తెలిపారు. ప్రతి వాహనానికి జలమండలి పని కల్పిస్తుందని చెప్పారు. మూడు నెలలకు ఒకసారి వాహనాన్ని జలమండలి తనిఖీ చేస్తుందన్నారు. గాంధీని ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలిస్తున్నారని చెప్పారు. శాంతియుత పో రాటం చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. గాంధీ ఫొటోలు పెట్టుకుని ఢిల్లీలో కొందరు నినాదాలు ఇస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో గాంధీజీ ఫొటోలకు పోజులు ఇవ్వడం తప్ప.. ఆచరించరని విమర్శించారు.

గాంధీ ఆలోచనలతో స్వచ్ఛ హైదరాబాద్, పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతకుముందు వేదికపై గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, భేతి సుభాష్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రకాశ్ గౌడ్, గోపీనాథ్, మెతుకు ఆనంద్, ఎమ్మెల్సీ ప్రభాకర్ పాల్గొన్నారు.

# కరోనా వ్యాక్సిన్ సృష్టికర్తలకు నోబెల్ పురస్కారం

స్వీడన్: వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు డా.కాటలిన్ కరికో, డా.డ్రూ వీస్‌మన్‌లకు 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని ప్రకటించింది జ్యూరీ. కరోనా వైరస్‌ను అరికట్టే క్రమంలో వ్యాక్సిన్ల తయారీలో మెసెంజర్ ఆర్ఎన్ఏను అభివృద్ధి చేసినందుకు వీరికి ఈ అత్యున్నత పురస్కారం లభించింది.హంగేరీకి చెందిన డా.కాటలిన్ కారికో, అమెరికాకు చెందిన డా.డ్రూ వీస్‌మన్‌లు చేసిన కృషికి 2021లోనే లష్కర్ అవార్డు లభించగా రెండేళ్లకు నోబెల్ బహుమతి వీరి తలుపుతట్టింది. ముఖ్యంగా ప్రపంచాన్ని అతలాకుతం చేసిన మహమ్మారి కరోనాను కట్టడి చేయడంలో వీరిద్దరూ విశేషంగా శ్రమించారు. కరోనా కట్టడిలో వీరు పరిశోధించిన ఎమ్ఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని



న్యూక్లియో సైడ్ బేస్ మాడిఫికేషన్లకు సంబంధించిన ఆవిష్కరణలకు గాను వీరికి ఈ ఏడాది వైద్య శాస్త్రంలో నోబెల్ ప్రకటించింది స్వీడెన్ స్టాక్‌హోంలోని నోబెల్ కమిటీ.ఎప్పటిలాగే నోబెల్ అవార్డు గ్రహీతల పేర్లను వారం రోజులు పాటు ప్రకటించనుండి నోబెల్ జ్యూరీ. అందులో భాగంగా మొదట వైద్య శాస్త్రానికి సంబంధించిన కమిటీ మంగళవారం ఫిజిక్స్, బుధవారం కెమిస్ట్రీ, గురువారం అత్యంత ప్రాచుర్యం పొందిన సాహిత్య విభాగం శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 9న ఆర్థిక రంగంలో నోబెల్ అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించనున్నారు. అయితే ఈసారి నోబెల్ పురస్కారాన్ని అందుకునే గ్రహీతలకు భారత కరెన్సీ ప్రకారం రూ.7.58 కోట్లుగా ఉన్న పారితోషికాన్ని పెంచుతూ రూ.8.35 కోట్లు బహుకరించనున్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

(మొదటి పేజి (తరువాయి)

వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. సర్వేల్లో ఓసిల కంటే బిసిలకు 2 శాతం తక్కువ ఉన్నా బిసిలకే టికెట్లు ఇస్తామని చెప్పారు. బిసిలకు బిఆర్ఎస్ ఇచ్చిన సీట్ల కంటే ఎక్కువే ఇస్తామని మరోసారి రేవంత్ స్పష్టం చేశారు.తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి గులాబీ బాస్, సీఎం కేసీఆర్ ముందుంటే.. ఒక్క అభ్యర్థులను పక్కనెట్టి మిని మేనిఫెస్టో, గ్యారంటీ స్కీములను ప్రకటించి జనాల్లోకి దూసుకెళ్తోంది కాంగ్రెస్. ఇక బీజేపీ అయితే.. కేంద్రం నుంచి కమలనాథులను తీసుకొచ్చి మరీ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించే యత్నం చేస్తూ వస్తోంది. దీంతో.. అధికార పార్టీకి దిక్కుతోచని పరిస్థితి అయ్యింది. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీముల ప్రకటన తర్వాత బిఆర్ఎస్ అడ్రస్ కనిపించకుండా పోయిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని 25 సీట్లు దాటనివ్వం. ఈ నెలలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుంది. మేనిఫెస్టోలో మరిన్ని ఆయుధాలు బయటపెడతాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్ళు మళ్ళీ మేనిఫెస్టో అనడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏం చెప్పినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. చేరికలు కంటిన్యూగా కొనసాగుతాయి. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం ఎవరితరం కాదు. అధికారం కోల్పోతామని కేటీఆర్, హరీష్ రావు భయపడి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు రెడీ అయ్యాయి.. ఏఐసీసీ ఆమోదం తెలపగానే ప్రకటిస్తాం. కేసీఆర్ మానస పత్రికల్లో రోజూ నా వార్తలు వేస్తున్నారు. దాన్ని బట్టి నన్ను వాళ్ళు ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌లో బీసీ ఆశావాహుల కోసం పీసీసీ చీఫ్‌గా నేను కొట్లాడుతాను. సర్వే లో ఓసి, బీసీకి సమాన రిజల్ట్ వస్తే బీసీకే టిక్కెట్ ఇస్తాం. తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీసీలు అడగడంలో తప్పులేదు. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన సీట్ల కంటే మేం ఎక్కువ ఇస్తాం' అని రేవంత్ రెడ్డి ప్రకటనే చేశారు. ప్పటికే ఆరు గ్యారెంటీ స్కీములు, వర్గాల వారిగా డిక్లరేషన్లు, మిని మేనిఫెస్టో ప్రకటించిన కాంగ్రెస్.. త్వరలోనే మరో అదిరిపోయే మేనిఫెస్టోతో రాబోతోందని రేవంత్ స్పష్టం చేశారు. ఇంకా అసలు సిసలైన సినిమా ముందున్నది అనే రేవంత్ చెప్పారు. ఇప్పటి వరకూ ఒకలెక్క.. ఇకపై ఒక లెక్క అంటూ బీఆర్ఎస్‌కు అవాక్కయ్యేలా మేనిఫెస్టో, చేరికలు, టికెట్లు, సీట్ల గురించి రేవంత్ ప్రకటనలు చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములతోనే లాక్కోలేక.. పీక్కోలేక.. తర్జన భర్జన పడుతున్న బీఆర్ఎస్.. పథకాలు ప్రకటిస్తుందని మండిపడ్డారు.

## మహిళలను అవమానించడం నేరం

తిరుపతి: టీటీడీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి రోజా స్పందించారు. మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన ఓ వ్యక్తి మహిళా మంత్రిపై చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. బండారు వ్యాఖ్యలు వింటే అతని తల్లిదండ్రుల పెంపకం ఎలాంటిదో అర్థమవుతోందని పేర్కొన్నారు. మహిళలు స్వతంత్ర్యంగా బతికేలా ఉండాలని, వారిని అవమానించడం నేరమని మండిపడ్డారు. స్థాయిని బట్టి కాకుండా ప్రతి మహిళకు గౌరవం దక్కాలని అన్నారు.బాబు గాడ్సేకంటే ఘోరమైన వ్యక్తి

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై మంత్రి రోజా ఫైర్ అయ్యారు. ప్రజాసొమ్ము దోచుకున్న వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. బాబు గాడ్సేకంటే ఘోరమైన వ్యక్తి అని మండిపడ్డారు. చంద్రబాబు జీవితమే హింసా మార్గమని, జైల్లో ఆయన దీక్ష చేయడమంటే గాంధీజీను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డు కన్నా హీనం, గాడ్సే కంటే ఘోరం అని చంద్రబాబును ఉద్దేశించి గతంలో ఎన్టీఆర్ అన్నారని రోజా గుర్తు చేశారు.సన్యాసీ, సన్యాసీ కలిస్తే బుడిద రాలుతుందిచంద్రద్రబాబు నిరాహార దీక్షను ఖండిస్తున్నామన్నారు. టీడీపీ నాయకుల దొంగ నిరాహార దీక్షలను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిస్తున్నట్లు చెప్పారు. కోటి సభ్యత్వం అంటున్న టీడీపీకి కంచాలు మోగించడానికి జనాలు ముందుకు రాలేదని విమర్శించారు. 15 సీట్లలో పోటీ చేసేందుకు కూడా జనసేనకు అభ్యర్థులు లేరని దుయ్యబట్టారు. పొత్తు పెట్టుకోకుండా పోటీ చేయలేని పార్టీ టీడీపీదని మండిపడ్డారు. సన్యాసీ, సన్యాసీ కలిస్తే బుడిద రాలుతుందని ఎద్దేవా చేశారు.

## వారి కలలను నెరవేర్చేందుకు కృషి చేద్దాం

(మొదటి పేజి (తరువాయి)

తీసుకెళ్లడానికి మొత్తం మానవాళిని ప్రేరేపిస్తుంది. ఆయన కలలను నెరవేర్చేందుకు మనం ఎల్లప్పుడూ కృషి చేద్దాం. అతని ఆలోచనలు ప్రతి యువకుడికి అతను కలలుగన్న మార్పునకు కారకునిగా, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది." అంటూ మోడీ ట్వీట్ చేశారు. అంతేకాకుండా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా విజయ్ ఘాట్ వద్ద ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. అంతకుముందు ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. "లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ.. ఆయన సరళత, దేశం పట్ల అంకితభావం.. 'జై జవాన్, జై కిసాన్' ఐకానిక్ పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తుంది.. తరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతదేశం పురోగతి పట్ల అతని అచంచలమైన నిబద్ధత, సవాళ్ల సమయంలో అతని నాయకత్వం ఆదర్శప్రాయంగా నిలిచాయి. బలమైన భారతదేశం కోసం ఆయన దార్శనికతను సాకారం చేసుకోవడానికి మనం ఎల్లప్పుడూ కృషి చేద్దాం." అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీతోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తెలంగాణ సాధన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి

## వక్కవంతుల విజయ్ కుమార్ – జూలూరి గౌరీ శంకర్, డేవిడ్ కుమార్




కోదాడ అక్టోబర్ 2 జనవాహిణి ప్రతినిధి :- ఆంధ్ర సరిహద్దు తెలంగాణ ముఖద్వారంలో మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించడానికి వక్క వంతుల విజయ్ కుమార్ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ లు అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన వక్క వంతుల విజయకుమార్ సంతాప సభలో ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జూలూరు గౌరీ శంకర్, డేవిడ్ కుమార్ మాట్లాడుతూ మునగాల పరగణాలో గల కొక్కిరేణి, వెలిదండ గ్రామంలో జన్మించి గ్రామం నుండి కుటుంబం నుండి ఉద్యమ స్ఫూర్తిని బాల్యం నుండే పునికిపుచ్చుకున్న విజయ్ కుమార్ కడవరకు కొనసాగించారన్నారు. కోదాడలో జై తెలంగాణ అంటూ తెలంగాణ వాదాన్ని ఒక్కడే భుజాన వేసుకుని అనేక ఆందోళనలో పాల్గొని తెలంగాణ వచ్చేవరకు పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థి ఉద్యమాలకు కేంద్ర బిందు వైన కేఆర్ఆర్ కళాశాలలో ఉన్నత విద్యలు చదువుతూ విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు నాయకునిగా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేసిన పోరాట యోధుడు విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో సాగర్ వరకు చేపట్టిన పాదయాత్రలో భాగస్వామి అయినటువంటి తెలంగాణ ఉద్యమకారుడుగా పేరుగాంచిన వ్యక్తి విజయ్ కుమార్ అన్నారు. మరో తెలంగాణ ఉద్యమకారులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి క్లాస్మేట్ గా ఉండి విప్లవ విద్యార్థి ఉద్యమాలతో పాటు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించాడని విజయ్ కుమార్ పోరాట స్ఫూర్తిని పలువురు స్మరించారు. న్యాయవాద విద్య పూర్తి చేసి న్యాయవాద వృత్తి చేపట్టి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేసి కోదాడ కోర్టు అభివృద్ధితో పాటు న్యాయవాదల సమస్యలపై పోరాడిన వ్యక్తి విజయ్ కుమార్ అని న్యాయవాదులు పేర్కొన్నారు. విజయ్ కుమార్ మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. విజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కూతురు వర్ష, కుమారుడు తరుణ్, కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, దొడ్డ నారాయణరావు, ములకలపల్లి రాములు, దొడ్డ వెంకటయ్య, హై కోర్టు న్యాయవాది నాగిరెడ్డి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, పగడాల రామచంద్ర రెడ్డి, రాయపూడి చిన్ని, గంధం బంగారు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, చందు నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్, కనగాల వెంకటరామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మట్ట రెడ్డి, దరవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు...

### గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మేయర్.. డిప్యూటీ మేయర్...



మేడ్చల్ జిల్లా, కాప్రా జనవాహిణి న్యూస్ అక్టోబర్ 02 సోమవారం :- జవహర్ నగర్... అహింసే ఆయుధంగా పోరాడి విజయం సాధించిన గొప్ప మహనీయులు మహాత్మా గాంధీ జి అని అన్నారు.. జవహర్ నగర్ మేయర్ కావ్య... డిప్యూటీ మేయర్ శ్రీనివాస్..జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నాడు మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య. డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్. మున్సిపల్ కమీషనర్ రామలింగం.అనంతరం వారు మాట్లాడుతూ అహింసే ఆయుధంగా పోరాడి విజయం సాధించిన గొప్ప నాయకుడు మన జాతిపిత మహాత్మాగాంధీ అని అన్నారు.ఇప్పుడున్న యువత వారి జీవితాన్ని ఆధార్షంగా తీసుకోవాలని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.గాంధీజీ చూపించిన పోరాట పటిమ ప్రపంచానికే ఆదర్శంగ నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం లో మేయర్ మేకల కావ్య. డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్. కమీషనర్ రామలింగం.కార్పొరేటర్ లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

## – కలెక్టర్ జీతేష్ వి పాటిల్



కామారెడ్డి అక్టోబరు 02 జనవాహిణి :- సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో దేశానికి స్వాతం త్ర్యం సముపార్జించిన మహనీ యుడు జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. అదేవిధంగా జై జవాన్ జై కిసాన్ నినాదంతో సుపరిచితుడైన, స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకుగా పాల్గొన్న లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినం కూడా నేడని, వారు దేశం కోసం సర్వం త్యజించి , నిజాయితీగా పనిచేశారని అన్నారు. ఇద్దరు మహనీయుల జన్మదినం నేడు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జాతిపిత 154 వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా సహాయ నిరాకరణ వంటి ఎన్నో ఉద్యమాలు అహింసా మార్గంలో చేపట్టి బ్రిటిష్ వారిని దేశం నుండి పారద్రోలారన్నారు. ఆ మహనీయుల నిస్వార్ధ సేవలు, త్యాగాల ఫలితంగా మనమీనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా అట్టి మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి ఆలోచనతో ముందుకు సాగాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకన్న, వైస్ చైర్మన్ కుంబాల రవి, మున్సిపల్ కమీషనర్ దేవేందర్, టి.యెన్.జి.ఓ. అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీ

- కొమరబండ నుండి దుర్గాపురం వరకు మహాత్మా గాంధీ రోడ్డుగా నామకరణానికి ఓకే చెప్పిన ఎమ్మెల్యే
- సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో గాంధీ 154వ జయంతి వేడుకలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు పోవడంలో యువత పాత్ర ఎంతో కీలకం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ అక్టోబర్ 02 జనవాహిణి ప్రతినిధి :- స్థానిక బస్టాండ్ సెంటర్లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని గాంధీ విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు



అన్నారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడని అన్నారు.ఆ కాలంలోనే గాంధీని ప్రజలు ప్రేమతో బాపు అనీ. మహాత్ముడు. అనీ పిలుచుకొనసాగారు. హింసకు ప్రతిహింస అనేది గాంధీ దృష్టిలో దుర్మార్గము అని అన్నారు. అనంతరం సత్యమేవ జయతే సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కొమరబండ నుండి దుర్గాపురం వరకు మహాత్మా గాంధీ రోడ్డు ఎంజీ రోడ్డు. గా నామకరణం చెయ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ని అడగగా వెంటనే స్పందించిన ఓకే చెప్పిన ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేసిన సేవా సమితి సభ్యులు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు,పుట్టా సురేంద్రబాబు,తేజ జానకి రామయ్య,భాస్కర్,భరణి రెడ్డి,రహీం,రవితేజ,వీరభద్రరావు,వీరబాబు,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవనితల్లి ముద్దుబిడ్డ



కామారెడ్డి అక్టోబర్ 02 (జనవాహిణి)

కళ్ళజోడు, చేతికర్ర, పంచెకట్టు
అనగానే – స్ఫురణకొచ్చు ఆ రూపం..

దండి పేరు వినగానే
జ్ఞాపకాల దండు మెదులు..

సత్యాగ్రహ మనగానే –
కనుల ముందు సాక్షాత్కారం
ఆయన రూపం..

భరతదేశ స్వేచ్ఛలోన
బడిపిల్లల జేజేలలోన
వినిపించే నినాదం..

స్వేచ్ఛా వాయువులు పీల్చు
ప్రతి ఒక్కరి హృదిలోన
ప్రతిధ్వనించు తన నామం..

అడుగు ముందుకేసాడో
వేల అడుగులనుసరించు
మార్గదర్శి అతడు..

సహకరించకుంటే చాలు
అన్యాయం సాగదని –
సహాయ నిరాకరణ
ఉద్యమంతో తెలిపాడు..

శాంతి తోనే క్రాంతి అంటూ..
సహనం ఆయుధమంటూ..

అహింసే విజయానికి
పునాది రాయంటూ..
బంగరు భూమికి స్వేచ్ఛా
రంగులు అద్దిన ఘనుడు..

నిగ్రహమే విగ్రహమై నిలిచిన
మహనీయుడు..

సహనమనే ఆయుధమే
చేబూనిన వీరుడు..
శాంతితోనే స్వరాజ్యాన్ని
సాధించిన ధీరుడు..

ఆవేశం కాదు మనిషి
ఆలోచన ఎదగాలని –
క్రమ శిక్షణ ఉంటేనే
సాధించును విజయాలని –

ఆచరించి చూపించిన
ఆదర్శ ప్రాయుడతడు..

అతనే అతనే మన
బోసినవ్వు బాపూజీ!
అవని తల్లి ఒడి మురిసిన
ముద్దు బిడ్డ అతనే !!

కందాళ.పద్మావతి
తెలుగు పండితులు
కామారెడ్డి జిల్లా

# మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి అక్టోబర్ 02 జనవాహిణి :- జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా దోమకొండ మండల కేంద్రంలోనీ మహాత్మా గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయమని ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తి తీసుకొని యువత ముందుకు పోవాలని తెలిపారు. ఏది సాధించాలన్న శాంతియుత మార్గం ద్వారానే సాధించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఐరెని నరసయ్య ,ఎంపీపీ కానుగంటి శారద నాగరాజ్ , ఎంపీటీసీ కడారి రమేష్, కోట సదానంద, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, వార్డు సభ్యులు బొమ్మెర శ్రీనివాస్ ,కో ఆప్షన్స్ సభ్యులు షమ్మీ, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మేన్ రోడ్డుపై అత్యంత వైభవంగా భజరంగ్ దళ్ శౌర్య జాగరణ శోభాయాత్ర





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జనవాహిని వార్త ప్రతినిధి :- సోమవారం 02/10/23 న ఉదయం మణుగూరు ప్రఖండలో విశ్వహిందూ పరిషత్తు %డ%గీతాధర్మప్రచారసేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో భజరంగ్ దళ్ శౌర్య జాగరణ శోభాయాత్ర అత్యంత వైభవంగా మణుగూరు మేన్ రోడ్డుపై నిర్వహించారు. అనంతరం బాలాజీ నగర్ లోని శ్రీసీతారామ ఆలయంలో సత్సంఘ్ కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్తు తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి ముదుపు.యాదిరెడ్డి ని, బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత సహ సంయోజక్ కన్నెబోయిన.వెంకట్ ని,విశ్వహిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షులు చిలుకూరి.నాగేశ్వరరావుని,విశ్వహిందూ పరిషత్తు జిల్లా కార్యదర్శి గంగాదరి.సీతని, విశ్వహిందూ పరిషత్తు జిల్లా సత్సంఘ్ ప్రముఖ్ నెట్టెం. రాధాకృష్ణ గారిని వేదికపైకి మణుగూరు ప్రఖండ ఉపాధ్యక్షుడు ఆగోలు సత్యం వేదికకు పరిచయం చేసి వారిని వేదిక మీదకు ఆహ్వానం పలికారు. ఓంకారం ప్రార్థన, ఏకతా మంత్రం,శ్రీరామ జయ రామ మంత్రం చదివి అనంతరం భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. అనంతరం కన్నెబోయిన. వెంకట్ బజరంగ్ దళ్ ఆవిర్భావం,లక్ష్యం గురించి వివరించారు. ముదుపు. యాదిరెడ్డి బజరంగ్ దళ్ శౌర్య జాగరణ యాత్ర గురించి, విశ్వహిందూ పరిషత్తు ఆవిర్భావం మరియు పలు అంశాలపై వివరించారు. నెట్టెం.రాధాకృష్ణ ముగింపు కార్యక్రమం శాంతి మంత్రాలతో కార్యక్రమం నిర్వహించారు.ఈరోజు కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి. వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘటన కార్యదర్శి సి హెచ్.లక్ష్మయ్య, యోగా గురువు నాదెండ్ల. మత్యాలరావు, ఆలయ ధర్మకర్త పితాని. రామ సత్యనారాయణ, ఆలయకమిటి సభ్యులు,బి.చంద్రమౌళి,గీతాధర్మప్రచారసేవాసమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఆలయకమిటి సభ్యులు అన్నప్రసాదం ఏర్పాటు నిర్వహించారు.

# బిఆర్ఎస్‌ది గాంధీ స్ఫూర్తి అయితే

## బిజెపిది గాడ్సే స్ఫూర్తి - గాంధీ ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ పాలన - కాంగ్రెస్సులో నకిలీ గాంధీలు...పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్2 బీఆర్ఎస్ పార్టీది గాంధీ స్ఫూర్తి అయితే.. బీజేపీది గాడ్సే స్ఫూర్తి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌తో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ తరఫున నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. గాంధీ ఆశయాలను కేసీఆర్ ప్రభుత్వం కచ్చితంగా ఆచరిస్తున్నదని తెలిపారు. గాంధీ సినిమాను దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు రాష్ట్రంలో ప్రదర్శించి జాతిపిత గురించి మరింతగా తెలిసేలా చేశామన్నారు. నకిలీ గాంధీలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. నిన్న పీఎం మోదీ అబద్దాలు అలవోకగా మాట్లాడారని ధ్వజమెత్తారు. మోదీ లాంటి వ్యక్తి గల్లీ నాయకుడి స్థాయిలో వ్యవహరించారు. ప్రాజెక్టుల ద్వారా ఒక చుక్క నీరు పారలేదని మోదీ నిస్సిగ్గుగా మాట్లాడారు. ఇంత కన్నా అబద్ధం మరొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు.

మా ప్రాజెక్టుల నుంచి నీళ్లు రాకపోతే ఇన్ని లక్షల టన్నుల ధాన్యం ఎలా పండిందని మోదీని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు. మోదీకి బీజేపీ నేతలు తప్పుడు స్క్రిప్ట్ రాసి ఇచ్చారు. కనీసం రేపు నిజామాబాద్‌లోనైనా స్క్రిప్ట్ సరి చేసి మాట్లాడాలని సూచించారు. రైతు ఆత్మహత్యలపై కేంద్ర మంత్రి తోమర్ ఓ మాట చెబితే ప్రధాని మరో మాట చెప్పారు.. ఆ మాటలు విని అందరూ నవ్వుకుంటున్నారు. ప్రధాని రేపైనా నిజాలు మాట్లాడాలి. మా రైతుబంధుకు మీ కిసాన్ సమ్మాన్ నిధికి పోలిక ఎక్కడ అని ప్రశ్నించారు. రైతు బంధు ద్వారా ఇప్పటికే మేము రూ. 75 వేల కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేశాము. కేంద్రం జమ చేసింది రూ.10 వేల కోట్లు మాత్రమే అని ఎమ్మెల్సీ పల్లా పేర్కొన్నారు. బీజేపీ అంటే బిజినెస్ జనతా పార్టీ అని పల్లా రాజేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. పసుపు బోర్డుపై తొమ్మిదేళ్లుగా మొత్తుకుంటే ఇపుడు ఎన్నికల ముందు మోదీ ప్రకటన చేశారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఎపుడో ఇవ్వాల్సింది.. ఇప్పుడు ప్రకటించారు. గిరిజన విశ్వవిద్యాలయానికి కేసీఆర్ ప్రభుత్వం భూమి ఇవ్వలేదని మోదీ అబద్దాలు మాట్లాడారు. మోదీ మాట్లాడింది తప్పు అని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని స్పష్టం చేశారు. గాడ్సే వారసులకు, నకిలీ గాంధీలకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారు.. తెలంగాణ గాంధీ కేసీఆర్‌నే ప్రజలు నమ్ముతారని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మళ్ళీ ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కే ఉంటుందన్నారు.

కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మరు. కర్ణాటక మోడల్ ఫెయిల్ మోడల్. కాంగ్రెస్ పథకాలు ముందట పడవు. కాంగ్రెస్ ఏ పథకం అమలు చేసినా.. అది చివరి దాకా అమలు కాదని చరిత్ర చెబుతోంది. కర్ణాటక ప్రస్తుతం కరువుతో అల్లాడుతోంది అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

# దేశం మార్పు కోరుకుంటోంది

**- ఎన్సీపీ వ్యవస్థాపకులు శరద్ పవార్**



పుణెళి,అక్టోబర్2 విపక్ష ఇండియా కూటమి తదుపరి కార్యాచరణ త్వరలో ఖరారవుతుందని ఎన్సీపీ వ్యవస్థాపకులు శరద్ పవార్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల తరవాత దేశంలో పెనుమార్పులు రాబోతున్నాయని అన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుతున్నారని, 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఈ మార్పు కనిపిస్తుందని ఆయన అన్నారు. తమ పార్టీ చీలిక వ్యవహారానికి సంబంధించి ఈనెల 6న ఢిల్లీలో జరిగే ఈసీ విచారణకు హాజరవుతానని తెలిపారు. ఎన్సీపీ వ్యవస్థాపకులు ఎవరన్నది అందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

రద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ తిరుగుబాటుతో ఎన్సీపీ జులై 2న నిట్టనిలువునా చీలిన సంగతి తెలిసిందే. అజిత్ పవార్ నేతృత్వంలో పలువురు ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండే శిబిరంలో చేరారు. వీరిలో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. పార్టీ పేరు, గుర్తు తమకే చెందాలంటూ ఇరువర్గాలూ ఈసీని ఆశ్రయించాయి. ఎన్సీపీ ఎవరిదనేది అందరికీ తెలుసని, కొందరి అభిప్రాయం వేరుగా ఉన్నా ప్రజాస్వామ్యంలో వారికి ఆ హక్కు ఉంటుందని, దీనిపై తాను వ్యాఖ్యానించనని పవార్ పేర్కొన్నారు. బీజేపీతో చేతులు కలిపిన వారికి ఎన్సీపీలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ తరహాలో రాజీపడటాన్ని తాము ఆమోదించబోమని ఆయన స్పష్టం చేశారు.

# మహాత్ముడి జయంతి..అహింసా దినోత్సవం

న్యూఢిల్లీ,అక్టోబర్2: మహాత్మా గాంధీ పుట్టిన రోజైన అక్టోబరు 2వ తేదీని ప్రపంచ అహింసా దినోత్సవంగా పాటిస్తారు. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (అక్టోబరు 2, 1869 - జనవరి 30, 1948) భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. 20వ శతాబ్దిలోని రాజకీయనాయకుల లో అత్యధికముగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా ఆయనను కేబుల్ న్యూస్ నెట్వర్క్ జరిపిన సర్వేలో ప్రజలు గుర్తించారు. అహింస, సత్యం, కోపము లేకపోవడం, మృదుస్వభావం, సిగ్గు, చాపల్యం లేకపోవడం,తేజస్సు, ఓర్మి, పట్టుదల, శుచిత్వం, ద్రోహచింతన లేకపోవడం, అభిమాన రాహిత్యం దైవ గుణ సంపద, అహింస, సమత్వము, తృప్తి, తపస్సు, దానము, యశస్సు మొదలైన భావాలు దైవం వల్లనే కలుగుతాయి.ధర్మాలు అన్నింటిలో అహింస శ్రేష్ఠమైన ధర్మం. భూతదయను మించిన పుణ్యం, హింసను మించిన పాపం లేదని వేదోపనిషత్తులు చెబుతున్నాయి.అహింస మహావిష్ణువునకు ప్రీతికరమైన ఎనిమిది పుష్పాలలో మొట్టమొదటిది. అహింస, ఇంద్రియ నిగ్రహం, భూతదయ, సహనం, శాంతం, తపస్సు, ధ్యానం,సత్యం అనేవి ఈ ఎనిమిది పుష్పాలు. ఈ ఎనిమిది కలిగినవారు చాలా గోప్పవారవుతారు. ఏది అయినా సరే సాధించగలరు. అలా సాధించి చూపినవాడు మహాత్మా గాంది.

గాంధీగారి జన్మదినం సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళి అందిస్తూ. అంతర్జాతీయ సత్యాగ్రహ అహింసాదినోత్సవం జరుపుకోవడం గర్వకారణం.

# అబద్ధాలు మాట్లాడలంలో మోడీని మించిన మరేవ్వరూ లేరు

**- రైతుల గురించి మోడీ మాట్లాతుంటే నవ్వొస్తోంది : జగదీశ్‌రెడ్డిత**

సూర్యాపేట,అక్టోబర్2 అబద్ధాలు మాట్లాడటంలో ప్రధాని మోదీని మించినోడు లేరని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ గురించి ప్రధాని మాట్లాడుతుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. గుజరాత్ రైతులు కూడా ఆయనను చూసి నవ్వుకుంటున్నారని చెప్పారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రూ.35 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ప్రధాని సొంతరాష్ట్రం గుజరాత్‌లో 35 రూపాయలు కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతు బంధు కింద రైతన్నలకు ఏడాదికి రూ.75 వేల కోట్లు ఇస్తున్నామని, గుజరాత్‌లో 10 రూపాయలైనా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనడానికి యాదాద్రి పవర్ ప్లాంటే నిదర్శనమన్నారు. ఇప్పటి వరకు ప్లాంటుకు అనుమతులు ఇవ్వలేదని విమర్శించారు. గుజరాత్‌లో, భారత్‌తో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. కరెంటు లేక పొలాలు ఎండిపోతున్నాయని చెప్పే కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి విద్యుత్ వైర్ పట్టుకుంటే తెలుస్తుందని వెల్లడించారు. 24 గంటల విద్యుత్ గురించి మాట్లాడే హస్తం పార్టీ నేతలు.. ఏ క్షణమైనా కరెంటు తీగలు పట్టుకోవచ్చన్నారు. కాగా, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దార్శనికతతోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐటీ హబ్స్, అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 12కు పన్నెండు ఎమ్మెల్యే స్థానాలను మరోసారి బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని స్పష్టం చేశారు.

# గాంధీజీ అందరికీ ఆదర్శప్రాయుడు

నల్లగొండ,అక్టోబర్2 గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ. కుల, మతవర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నదే ఆయన అభిమతం అన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత కోసం ఎంతో కషి చేశారని చెప్పారు. బ్రిటిషర్స్‌కు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. నేటి యువతరం గాంధీజీ అడుగుజాడలలో నడవాల ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మిద్దాం

హైదరాబాద్,అక్టోబర్2 జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్మరించుకున్నారు. దేశానికి గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, విజయాల స్ఫూర్తి.. తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రగతి ప్రస్థానంలో ఇమిడి ఉంది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతిరూపాలుగా నిలిచాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

# సిఎం కెసిఆర్ కృషితోన్ద్దే పేదలకు నెరవేరిన సొంతంటి కల

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంగారెడ్డి,అక్టోబర్2:పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని సంక్షేమ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం కొల్లూరులో 6,067 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడైనా ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు ఉచితంగా ఇస్తున్నారా? ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇస్తున్నట్లు నిరూపిస్తే వెంటనే నా పదవికి రాజీనామా చేస్తానని ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం కోసం లక్ష ఇండ్లు నిర్మించాం. అవసరమైతే మరో లక్ష ఇండ్లను నిర్మిస్తాం. ఎవరు కూడా ఆందోళ చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానిత టెర్రిస్టుల అరెస్టు

న్యూఢిల్లీ,అక్టోబర్2 అనుమానిత ఐసిస్ టెర్రరిస్ట్‌తో పాటు మరో ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎన్ఐఏ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న ఐసిస్ టెర్రరిస్ట్ మహ్మద్ షానవాజ్ అలియాస్ షఫీ ఉజ్మాను పట్టిచ్చిన వారికి రూ 3 లక్షల రివార్డు ప్రకటించారు. ఐసిస్ మాడ్యూల్‌పై సమాచారం అందడంతో ఉగ్రవాద అనుమానితులను అరెస్ట్ చేశారు. ఢిల్లీ సహా ఉత్తరాదిలో ఉగ్రదాడులకు వీరు ప్రణాళికలు రూపొందించినట్టు భావిస్తున్నారు. వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన షానవాజ్ కోసం పుణే ఐసిస్ మాడ్యూల్ కేసులో గాలిస్తున్నారు. ఢిల్లీకి చెందిన షానవాజ్ పుణేలో పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకున్నాడు. షానవాజ్ సహా ముగ్గురు ఉగ్రవాద అనుమానితులను ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. ఐఈడీలను తయారుచేయడంలో వాడే లిక్విడ్ కెమికల్ సహా వారి నుంచి పలు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# కేరళలోని కొచ్చిలో ఘోరం

**- ఇద్దరు డాక్టర్లు మృతి**

**-మృతులు డాక్టర్ అద్వైత్ 29, అజ్మల్29గా గుర్తింపు**

తిరువనంతపురం,అక్టోబర్2):కేరళలోని కొచ్చిలో రాత్రి ఘోరం జరిగింది. గూగుల్ మ్యాప్ ఆధారంగా వెళ్తున్న ఓ కారు పెరియార్ నదిలోకి వెళ్లింది. దీంతో కారు నీట మునిగింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు డాక్టర్లు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు

ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతులను డాక్టర్ అద్వైత్(29), అజ్మల్(29) గా గుర్తించారు. వీరిద్దరూ ఓ ప్రయివేటు ఆస్పత్రిలో పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురిని స్థానికులు రక్షించినట్లు పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్ పక్కదోవ పట్టించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# బీహార్‌లో కులాల సర్వే నివేదిక విడుదల



పాట్నా,అక్టోబర్2: బీహార్‌లో నిర్వ హించిన కులాల సర్వే నివేదికను సోమవారం విడుదల చేశారు. ఈ రిపోర్ట్ ప్రకారం ఆ రాష్ట్ర జనాభాలో 63 శాతం మంది ఇతర వెనుకబడిన వర్గాల ( ఓబీసీ)లకు చెందిన వారు. 16 శాతం మంది జనరల్ కేటగిరీకి చెందిన వారు. బీహార్ రాష్ట్ర జనాభా 13.1 కోట్లకుపైగా ఉంది. ఇందులో 36 శాతం అత్యంత వెనుకబడిన తరగతులు కాగా, 27.1 శాతం వెనుకబడిన తరగతులకు చెందిన వారు. 19.7 శాతం షెడ్యూల్డ్ కులాలు ( ఎస్సీ), 1.7 శాతం షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారు ఉన్నారు. మిగిలిన సాధారణ జనాభా 15.5 శాతం. కాగా, బీహార్‌లో నిర్వహించిన కుల ఆధారిత సర్వే ప్రకారం ఆ రాష్ట్ర జనాభాలో దాదాపు మూడింట రెండొంతుల మంది అంటే సుమారు 63.1 శాతం ఓబీసీలు ఉన్నారు. అలాగే ఓబీసీ వర్గాల్లో అత్యధికంగా 14.27 శాతం యాదవ వర్గం వారు ఉన్నారు. మొత్తంగా బీహార్ జనాభాలో ఎక్కువ శాతం ఓబీసీలు ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైన ఓబీసీ కోటాను జనాభాకు అనుగుణంగా పెంచాలన్న డిమాండ్ కూడా వినిపిస్తున్నది. మరోవైపు గాంధీ జయంతి రోజున కుల సర్వే నివేదిక విడుదల పట్ల బీహార్ సీఎం నితీశ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి కుల సర్వే ఫలితాలను వివరిస్తామని తెలిపారు.

# కమ్యూనిస్టులను విమర్శించడం దారుణం

**- సజ్జల వ్యాఖ్యలపై కోటంరెడ్డి మండిపాటు**



నెల్లూరు,అక్టోబర్2: దేశంలోనే కాదు. ప్రపంచంలోనే కమ్యునిస్టు పార్టీలను కొనే మొనగాడు ఇప్పటి వరకు పుట్టలేదని ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇకపై పుట్టబోడన్నారు.. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమ్యునిస్టు పార్టీల చరిత్ర మీకు తెలుసా అని ప్రశ్నించారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో సామాజిక, ప్రజా ఉద్యమాలకు, అణగారిన వర్గాల హక్కులు, మతసామరస్యం, స్వాతంత్రం కోసం కమ్యునిస్టు పార్టీలు చేసిన పోరాటాలను తెలుసుకోండని సూచించారు. కమ్యునిస్టు పార్టీలను విధానపరంగా విమర్శలు చేయొచ్చు. ఏపీలో చంద్రబాబు అక్రమ అరెస్టుని ఖండించి పోరాటాల్లో పాల్గొంటే తప్పేంటని అన్నారు. ఈ దేశంలోని చాలా పార్టీలు చంద్రబాబు అరెస్టును ఖండించాయి. ప్రపంచంలోని తెలుగువారంతా వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారు. సజ్జల వ్యాఖ్యలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. సజ్జల వెంటనే కమ్యునిస్టులకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ం


# తెదేపా, జనసేనకు 160 సీట్లు వచ్చినా ఆశ్చర్యం లేదు: డీఎల్

అమరావతి: ప్రస్తుతం ఉన్న నేతల్లో చంద్రబాబు నిజాయతీపరుడని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. "స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్‌కు ప్రయత్నించి ఉంటే ఎప్పుడో వచ్చేది.ఫైబర్‌నెట్‌లోనూ ఎలాంటి అవినీతి జరగలేదు. తెదేపా, జనసేన పొత్తుతో రాష్ట్రంలో ఒక ఊపు వచ్చింది. తెదేపా, జనసేనకు 160 సీట్లు వచ్చినా ఆశ్చర్యం లేదు. చంద్రబాబు, పవన్ పొత్తు మనస్పర్థలు లేని కూటమి. జగన్ అనుచరుల దురాగతాలు ప్రజల్లో నాటుకుపోయాయి. రాష్ట్రం సర్వనాశనం కావడానికి జగన్ కారణం" అని డీఎల్ ఆరోపించారు.

# సంపాదకీయం

## చిత్తశుద్ధిలేని శివపూజలేల ?

బిజెపి కూడా ఇతర పార్టీల లాగనే ఎన్నికల ముందు వరాలు కురిపించే పార్టీగా రుజువు చేసుకుంటోంది. బీహార్, కర్నాటకతో సహా గతంలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో లాగానే తెలంగాణలో కూడా ప్రధాని మోడీ ఎన్నికల వరాలు గుప్పించారు. ఓ రకంగా ప్రజలను వెర్రివాళ్లను చేసే ప్రయత్నాలు తప్ప మరోటి కాదు. నిజానికి ప్రజల సమస్యలు తెలుసుకుని..వాటిని ముందే పరిష్కరించుకుంటూ పోతే..దాని ప్రతిష్ట పెరిగేది. ప్రజల్లో ఆదరణ దక్కేది. కానీ అలా చేయడం లేదు. తెలంగాణకు సంబంధించిన పలు సమస్యల విషయంలో పదేళ్లుగా దాటవేస్తూ వచ్చినారు. ఇది ప్రజలకు సంబంధించిన సమస్యలుగా గుర్తించినట్లుగా లేదు. కేవలం బిఆర్ఎస్‌కు సంబంధించిన డిమాండ్లుగా చూడడం వల్లనే నిర్ణయాలు తీసుకోవడంలో పదేళ్ల కాలం పట్టింది. ఈ క్రమంలో పదేళ విలువైన సమయం కాసా గడిచిపోయింది. తాజాగా పాలమూరు పర్యటనలో ప్రధాని ప్రకటించిన హామీలన్నీ ఎన్నికల హామీలుగానే చూడాలి తప్ప ప్రజలపై ప్రేమతో ప్రకటించినవిగా చూడడాని కి లేదు. ఎందుకంటే పసుపు బోర్డు, ములుగు గిరిజన వర్సిటీ డిమాండ్లు పదేళ్ల క్రితం నాటివి. ఇప్పటికే ప్రకటించివుంటే..అవి కార్యరూపం దాల్చివుంటే పసుపు రైతులకు మేలు జరిగి వుండేది. దశాబ్ద కాలంగా పసుపుబోర్డు కోసం నిజామాబాద్ రైతులు పోరాడుతున్నారు. వారు రకరకాల పోరాటాలు చేశారు. కానీ ప్రధాని మోడీ పెడచెవిన పెట్టారు. గిరిజన వర్సిటి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా వినతులమీద వినతులు సమర్పిస్తూనే



ఉంది. ఇలాంటి ముఖ్య నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం వల్ల మేలు జరగదు. ఎన్నికల సమయంలో ఈ నిర్ణయాలు ఇప్పటికప్పుడు అమలు కావు. ఇవి కేవలం ఎన్నికల హామీలుగానే చూడాలి. అందుకే తెలంగాణలో పసుపు బోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేయగానే ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదు. ఈ ప్రకటన పాలమూరులో కాకుండా నిజామాబాద్‌లో చేసివుంటే..ఆలస్యానికి గల కారాణాలు వివరించివుంటే మరోలా ఉండేది. నిజానికి గత ఎన్నికల సమయంలో నిజమాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని బీజేపీ నేతలపై విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో బోర్డు కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపి అర్వింద్ అది అమలు చేయించలేక పడ్డ అవస్థలు చెప్పలేం. ఈ క్రమంలో మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇదొక్కటే కాకుండా అనేక పథకాలను ప్రకటించారు. శంకుస్థాపనలు చేశారు. ఇవన్నీ రానున్న ఎన్నికల కోసం ప్రకటించిన తాయిలాలుగానే చూడాలి. అలా కాదని అనలేం కూడా. ప్రధాని ప్రారంభించిన పనులు చూస్తే... 13,500 కోట్లతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులున్నాయి. నాగ్‌పూర్-విజయవాడ ఎకనమిక్ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. భారత్ పరియోజన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్- విశాఖపట్నం కారిడార్ ను జాతికి అంకితం చేశారు. ఆయిల్ అండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుతో పాటు హైదరాబాద్- రాయచూరు ట్రైన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆరు కొత్త భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇకపోతే కరోనా వ్యాప్తి తర్వాత ప్రపంచానికి పసుపు గొప్పదనం తెలిసిందన్న కారణం చూపి..ఇప్పుడే పసుపు గొప్పదనం గుర్తించినట్లుగా ప్రధాని మోడీ పసుపుబోర్డును ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్కరకటించారు. కరోనా తరవాత పలు దేశాలలో పసుపుపై పరిశోధనలు పెరిగాయని ,దేశంలో అత్యధికంగా తెలంగాణలో పసుపు ఉత్పత్తి అవుతుందని తెలిసిందే. రాష్ట్రంలో పసుపు రైతులకు ప్రయోజనం కలుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. ఇదే క్రమంలో తెలంగాణకు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నట్లు మోదీ వెల్లడించారు. రూ.900 కోట్ల వ్యయంతో ములుగు జిల్లాలో సమ్మక్క- సారక్క గిరిజన యూనివర్సిటీ పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాజాగా చేపట్టిన వేల కోట్ల పనులతో ఎన్నో వేల మందికి ఉపాధి దొరుకుతుందని, ప్రయోజనం కలుగుతుందన్నారు. మరోవైపు తెలంగాణలో పలు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని, వాటికి నిధులు అందిస్తున్నామని చెప్పారు. హైవేల నిర్మాణం తో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. అయితే గత కొన్నేళ్లుగా అనేక సమస్యల పై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక్క సమస్యపైనా ప్రధాని పెదవి విప్పలేదు. పాలమూరు గడ్డ మీదకి వచ్చిన ప్రధాని మోదీ నిజామాబాద్ జిల్లాకి సంబంధించిన పసుపు బోర్డు అంశం ప్రకటించడం హాస్యా స్పదం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని బీఆర్ఎస్ ఎంపీలు పలుమార్లు పార్లమెంట్‌లో ఆందోళన చేసినా కేంద్రం కనీసం స్పందించలేదు. కర్ణాటక ఎన్నికల సమయంలో మాత్రం అక్కడి అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం మనం మరచిపోలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయంటే కేంద్రం లోని బిజెపి పార్టీకి గిమ్మిక్కులు గుర్తుకొస్తాయని ప్రధాని ప్రకటనలతో సామాన్యులు కూడా తెలుసు కుంటున్నారు.

# అదానిలో చేతిలో బిజెపి స్టీరింగ్

- తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్‌స్థానంలో
- దేశానికి ధాన్యాగారంగా మారిన తెలంగాణ
- సిఎం కెసిఆర్ పాలనకు పట్టకడితే మరింత సంక్షేమం, అభివృద్ధి
- మలక్‌పేటకు టివి టవర్ పేరు బదులకుగా ఐటి టవర్‌గా మారుస్తా : మంత్రి కెటిఆర్




హైదరాబాద్,అక్టోబర్2 బీఆర్ఎస్ స్టీరింగ్ కేసీఆర్ చేతిలో ఉంది.. ఎంఐఎం స్టీరింగ్ అసదుద్దీన్ చేతిలో ఉంది.. బీజేపీ స్టీరింగ్ మాత్రం అదానీ చేతిలో ఉందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తలసరి ఆదాయం సహా పలు అంశాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హర్యానాను అధిగమించామని చెప్పారు. దేశానికి తెలంగాణ ధాన్యాగారంగా మారిందన్నారు. హైదరాబాద్ మలక్‌పేటలో ఐటెక్ న్యూక్లియస్ ఐటీ టవర్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశామన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలకు మెట్రో విస్తరిస్తామని చెప్పారు. ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మూసీ ఆధునీకరణ పనులను త్వతరలో పూర్తిచేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో గతంలో తరచూ కర్ఫ్యూ పరిస్థితులు ఉండేవన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తొమ్మిదేండ్లుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు.

చిన్నప్పుడు మలక్‌పేట్ అంటే టీవీ టవర్ అనేవాళ్లని, రాబోయే రోజుల్లో మలక్‌పేట అంటే ఐటీ టవర్ అంటారన్నారు. 44.20 ఎకరాల్లో ఐటీ టవర్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అయితే మొదటి విడతగా 10.35 ఎకరాల్లో రూ.1,032 కోట్ల వ్యయంతో 21 అంతస్తులతో 20 లక్షల చదరపు అడుగుల్లో ఐటెక్ న్యూక్లియస్ ఐటీ టవర్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. 36 నెలల్లోనే ఐటీ టవర్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి పెద్దకంపెనీలు ఇక్కడకు తీసుకొస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం దూసుకెళ్తున్నదని చెప్పారు. బెంగళూరు కంటే అధికంగా ఐటీ ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు.

## నోటీసు పట్టుకొని బండారు ఇంటికి పోలీసులు.. తీవ్ర ఉద్రిక్తత

పరవాడ: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఇంటివద్ద మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిరాహార దీక్ష చేస్తున్న బండారుకు వైద్య పరీక్షలు చేయించేందుకు పార్టీ నేతలు ప్రయత్నించారు.ఈ మేరకు ఇంటికి తీసుకొచ్చిన ప్రైవేటు అంబులెన్స్‌ను లోపలకు పంపేందుకు పోలీసులు నిరాకరించారు. ఈ క్రమంలో పోలీసులతో మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యనారాయణ తదితర నేతలు వాగ్వాదానికి దిగారు.బండారుకు 41ఏ, 41బీ నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పలువురు పోలీసులు గేటు దూకి మరీ మాజీ మంత్రి ఇంట్లోకి వెళ్లారు. దీంతో పోలీసుల తీరుపై తెదేపా కార్యకర్తలు, మహిళల ఆందోళనకు దిగారు.

మరోవైపు బండారు తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. వెన్నెలపాలెంలో బండారు ఇంటికి వచ్చి తెదేపా సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు సంఘీభావం తెలిపారు. ఎక్కడపడితే అక్కడ పోలీసులు 144 సెక్షన్ పెడుతున్నారని మండిపడ్డారు. బండారు భార్య పరవాడ పీఎస్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా.. పోలీసులు స్పందించలేదని, కనీసం రశీదూ ఇవ్వలేదని ఆరోపించారు. బండారును అరెస్టు



చేస్తే ఊరుకోబోమని మహిళలు తేల్చి చెప్పారు. మంత్రి రోజాకు రాజకీయ జీవితం ఇచ్చిందే తెదేపా అధినేత చంద్రబాబు అ.. భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు వీరంతా ఏమయ్యారు?అని ప్రశ్నించారు.

# నడి సముద్రంలో మునిగి ఉన్న శివాలయం..

**కొన్ని గంటలు మాత్రమే దర్శనం.. ఈ గుడికి వెళ్లాలంటే ఆ సముద్రుడే దారివ్వాలి..**

స్తంభేశ్వర్ మహాదేవ్ ఆలయం గుజరాత్ రాజధాని నగరం గాంధీనగర్ నుండి 175 కిలోమీటర్ల దూరంలో జంబూసర్‌లోని కవి కంబోయ్ గ్రామంలో ఉంది. ఈ శివాలయం సముద్రపు ఒడిలో మునగడం వల్ల చాలా విశిష్టమైనది.శివ పురాణం ప్రకారం, రాక్షసుడు తారకాసురుడు తన తపస్సుతో శివుడిని సంతోషపెట్టాడు. ప్రతిఫలంగా, శివుడు అతనికి కావలసిన వరం ఇచ్చాడు. శివుని కుమారుడు తప్ప మరెవరూ రాక్షసుడిని చంపలేరని, కొడుకు కూడా 6 రోజుల వయస్సులో ఉండాలని వరం.వరం పొందిన తరువాత, తారకాసురుడు ప్రతిచోటా ప్రజలను వేధించడం, చంపడం ప్రారంభించాడు. ఇదంతా చూసిన దేవతలు, ఋషులు అతన్ని చంపమని శివుడిని ప్రార్థించారు. వారి ప్రార్థన విన్న తరువాత, కార్తికేయ తెల్లని పర్వత కొలను నుండి జన్మించాడు. ఆరు రోజుల తర్వాత కార్తికేయ రాక్షసుడిని చంపాడు. అయితే ఆ రాక్షసుడు శివ భక్తుడని తెలుసుకుని కార్తికేయ దుఃఖించాడు.




కార్తికేయుడు ఈ విషయాన్ని గ్రహించినప్పుడు, విష్ణువు అతనికి ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి అనుమతించాడు. అసురులను సంహరించిన పాపాన్ని పోగొట్టడానికి శివలింగాన్ని ప్రతిష్టించమని విష్ణువు సలహా ఇచ్చాడు. కార్తికేయుడు సముద్రం మధ్యలో శివలింగాన్ని ప్రతిష్టించాడు. ఈ విధంగా ఈ ఆలయాన్ని తరువాత స్తంభేశ్వరాలయంగా పిలిచారు.ఈ ఆలయం పూర్తిగా నీటిలో మునిగిపోయి ఉంటుంది. రోజంతా సముద్ర మట్టం చాలా పెరుగుతుంది. కాబట్టి ఆలయం పూర్తిగా మునిగిపోతుంది. రోజులో కొంత సమయం తర్వాత, నీటి మట్టం తగ్గిన అనంతరం ఆలయం మళ్లీ కనిపించడం ప్రారంభమవుతుంది.అవును, ఇక్కడ శివుని దర్శనం పొందడానికి సముద్రమే ఒక మార్గాన్ని అందిస్తుంది. ఇది ఉదయం, సాయంత్రం రెండుసార్లు జరుగుతుంది. ఈ సమయంలో ప్రజలు సముద్రం మధ్యలోకి వెళ్లి శివుని

# ప్రధాని హామీలో చిత్తశుద్ధి లేదు

**ప్రాజెక్టులపై విషప్రచారం తగదు -ఎంపి రంజిత్ రెడ్డి మండిపాటు**

రంగారెడ్డి, అక్టోబర్2 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం అని ఎంపి రంజిత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధాని పాలమూరు గడ్డపై నుంచి దీనిపై ఎందుకు ప్రకటన చేయలేదో చెప్పాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని బీఆర్ఎస్ ఎంపీలు పలుమార్లు పార్లమెంట్‌లో ఆందోళన చేసినా కేంద్రం కనీసం స్పందించలేదన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో మాత్రం అక్కడి అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణ విషయంలో మాత్రం మోసపూరిత విధానాలు అవలంబి స్తోందని మండిప్డారు. మోదీ ఎన్నికల స్టంటులతో తెలంగాణ ప్రజల హృదయాన్ని గెలవలేరని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని హితవు పలికారు. మెడికల్ కాలేజీలు కేంద్రం ఒక్కటి ఇవ్వకున్నా, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి, ఉద్యమాలతో వాటిని వెనక్కి తీసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కరోనా సమయంలోనూ రైతు బంధు ఇవ్వడంతో పాటు రైతులకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ÷లంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డుతో పాటు జాతీయ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న తీరు కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిందే తప్ప మరోటి కాదని తెలిపారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేయక పోవటం వల్లే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్న మోదీ వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ప్రాజెక్టుల వల్ల చుక్కనీరు రాలేదనడం ప్రధాని మోదీ అవివేకానికి నిదర్శనం అని, తెలంగాణలో సాగునీటి విప్లవం సాగుతోందని చూస్తే తెలుస్తుందని



అన్నారు. నిన్న కాళేశ్వరం, నేడు పాలమూరు ప్రాజెక్టు.. ప్రపంచ సాగునీటి చరిత్రలోనే మానవ నిర్మిత అద్భుతాలుగా బిజెపి మాత్రమే గుర్తించలేదన్నారు.

లోక్‌సభ ఎన్నికల అనంతరం దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఆరు గ్యారెంటీలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు దశాబ్దాలలో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపిలకు వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పడం ఖాయమన్నారు.

## తెలంగాణలో ఎన్ఐఏ దాడులు

హైదరాబాద్,అక్టోబర్2:ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్ఐఏ దాడులు నిర్వహిస్తున్నది. హైదరాబాద్‌తోపాటు ఏపీలోని 60 చోట్ల పలువురు లాయర్లు, పౌరహక్కుల నేతల ఇండ్లల్లో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్ పేటలో ఉన్న జిల్లా పౌరహక్కుల సంఘం నేత ఎల్లంకి వెంకటేశ్వర్లు ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆయన పౌరహక్కుల సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇక పౌరహక్కుల ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న అన్నపూర్ణ, అనూశ నివాసాల్లోనూ ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. తిరుపతిలో ఉంటున్న న్యాయవాది క్రాంతి చైతన్య, నెల్లూరులో అరుణ, గుంటూరులో డాక్టర్ రాజారావుతోపాటు ప్రకాశం జిల్లాలోని చీమకుర్తికి చెందిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంతమాగూలూరులో ఓరు శ్రీనివాస రావు, రాజమంత్రిలోని బొమ్మెరలో పౌర హక్కుల నేత నాజర్, హార్లిక్స్ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం జిల్లాలో కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిస్కా కృష్ణయ్య ఇండ్లలో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇక హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందని ప్రముఖ న్యాయవాది, పౌరహక్కుల సంఘం నేత సురేశ్ ఇంటిపై ఎన్ఐఏ దాడి చేసింది.

## ఏపీలో దసరా సెలవులపై సర్కార్ క్లారిటీ

ఏపీలో దసరా సెలవులపై నెలకొన్న ఉత్కంఠకు ప్రభుత్వం ఎట్టకేలకు తెరదించింది.ఈసారి దసరా సెలవులపై తాజాగా పలు తేదీలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం కోసం విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం కాకుండా సెలవుల్ని మార్చి ఇస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది.

దీంతో విద్యార్థులు, టీచర్లు, తల్లితండ్రుల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ స్పష్టమైన ప్రకటన చేసింది.ఏపీలో అన్ని పాఠశాలలకు అక్టోబర్ 14 నుంచి 24 వరకూ సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ఇవాళ ప్రకటించింది. దసరా సెలవుల తర్వాత 25వ తేదీన తిరిగి స్కూళ్లు తెరుచుకుంటాయని వెల్లడించింది.

అలాగే ఫార్మాటివ్ అసెస్మెంట్ ఎఫ్ఏ2 పరీక్షలు ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపింది. దీంతో విద్యార్థుల్లో నెలకొన్న గందరోగళానికి తెరపడినట్లయింది. పరీక్షలు ముగిసిన తర్వాత దసరా సెలవులు ఇవ్వబోతున్నారు.అలాగే ఎఫ్ఏ2 పరీక్షలపైనా ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ పరీక్షలకు ఉమ్మడి ప్రశ్నాపత్రం ఉంటుందని, పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది. 9, 10 తరగతుల విద్యార్థులకు రోజుకు రెండు పరీక్షలు ఉదయం నిర్వహిస్తారు. అలాగే 6, 7,8 క్లాసులకు మాత్రం మధ్యాహ్నం పరీక్షలు నిర్వహిస్తారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు మత్రం ఉదయం ఒక పరీక్ష, మధ్యాహ్నం మరో పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 10వ తేదీలోగా సమాధాన పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తారు. అదే రోజు విద్యార్థుల తల్లితండ్రులతో టీచర్ల సమావేశం నిర్వహిస్తారు.అనంతరం 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ విద్యార్థులకు దసరా సెలవులు ఉండబోతున్నాయి. ఈ సమయంలో చేయాల్సిన కార్యక్రమాలపైనా గతంలోలాగే ప్రభుత్వం షెడ్యూల్ ఇచ్చే అవకాశముంది.




## 74 లక్షల వాట్సాప్ అకౌంట్లు బ్యాన్! ఒక్క నెలలోనే..

మెటా యాజమాన్యంలోని ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ భారత్‌లో ఒక్క నెలలోనే ఏకంగా 74 లక్షల అకౌంట్లు బ్యాన్ చేసింది.ఐటీ నిబంధనలకు అనుగుణంగా ఆగస్టు నెలలో 74 లక్షల ఖాతాలను నిషేధించినట్లు వాట్సాప్ తాజాగా విడుదల చేసిన ఇండియా నెలవారీ నివేదిక పేర్కొంది.ఆగస్టు నెలలో మొత?ం 74 లక్షల ఖాతాలను బ్యాన్ చేయగా వీటిలో 35 లక్షల అకౌంట్లపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకముందే ముందస్తుగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అకౌంట్లపై యూజర్ల నుంచి అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలతో పాటు ప్లాట్‌ఫామ్‌లో దుర్వినియోగాన్ని అరికట్టడానికి వాట్సాప్ సొంతంగా తీసుకున్ననివారణ చర్యల వివరాలు 'యూజర్-సేఫ్టీ రిపోర్ట్'లో ఉన్నాయి.ఆగస్టు 1 నుంచి ఆగస్ట్ 31 మధ్య, మొత్తం 74,20,748 వాట్సాప్ ఖాతాలను బ్యాన్ చేశామని,




వీటిలో 3,506,905 ఖాతాలపై యూజర్ల నుంచి ఫిర్యాదుల రాకపోయినా ముందస్తుగా చర్యలు తీసుకున్నట్లు వాట్సాప్ తెలిపింది.

# కష్టాల్లో స్టార్టప్

## గుడ్‌బై చెప్పిన కో-ఫౌండర్

బెంగళూరుకు చెందిన ఆన్-డిమాండ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ డన్జోకు భారీ షాక్ తగిలింది. లిక్విడిటీ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో డన్జో సహ వ్యవస్థాపకుడు దల్వీర్ సూరి కంపెనీకి గుడ్‌బై చెప్పారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ మద్దతున్న స్టార్టప్ భారీ పునర్నిర్మాణ ప్లాన్ ప్రకటించిన తరువాత నలుగురు సహ వ్యవస్థాపకులలో ఒకరైన దల్వీర్ సూరి సంస్థ నుంచి నిష్క్రమించడం చర్చకు దారి తీసింది. ఈ విషయాన్ని డన్జో %జజుూ% కబీర్ బిస్వాస్ సోమవారం ఉదయం ఇమెయిల్ ద్వారా ఉద్యోగులకు తెలియజేశారు. సూరి కొంత కాలంగా విరామం తీసుకోవాలని భావిస్తున్నారని, సరికొత్తగా ముందుకు సాగాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ త్రైమాసికం నుండే వ్యాపార పునర్వ్యవస్థీకరణకు సంబంధించి కొన్ని మార్పులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ( కిర్రాక్ కుర్రోడు: రూ. 45 వేలకే 'రోల్స్ రాయిస్'! వైరల్ వీడియో
)2015 మే నుంచిస్టార్టప్ కంపెనీకి కో-ఫౌండర్‌గా సూరి ఆరేళ్లకు పైగా పనిచేశారు. అలాగే డంజో మర్చంట్ సర్వీసెస తో సహా కొత్త వ్యాపారాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. కాగా గత కొన్ని నెలలుగా నిధుల సమీకరణం కోస కష్టపడుతోంది. ఈ కష్టాల నేపథ్యంలో గత కొన్ని నెలలుగా కంపెనీ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదు. నగదు కొరతతో సతమతమవుతున్న ఈ సంస్థకు నిధులు రాకపోవడంతో పరిస్థితి మరింత




దిగజారుతోంది. వీటన్నింటికి తోడు నష్టాలను చవిచూస్తోంది. జీతాలు చెల్లించడానికి కూడా డబ్బు లేదు. జీతాల చెల్లింపులను పలుమార్లు వాయిదా వేసిన సంస్థ గత నెలలో, ఆగస్టు నెల జీతాలకుగాను పేరోల్ ఫైనాన్సింగ్ కంపెనీ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కంపెనీ రెండో అతిపెద్ద పెట్టుబడిదారు అయిన గూగుల్ , బకాయిలు చెల్లించమని కోరుతూ కంపెనీకి లీగల్ నోటీసు పంపిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అంచనా వేయవచ్చు. బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ సంస్థ నీలెన్సో , గూగుల్ కలిపి దాదాపు రూ.4 కోట్ల బకాయినోటీసులిచ్చాయి.
అయితే ఎపుడు సూరి పదవీకాలం ముగిసేది, అతని స్థానంలో ఎవరు రాబోతున్నారనేది వెల్లడించలేదు. సూరి, బిశ్వాస్‌తోపాటు అంకుర్ అగర్వాల్ , ముకుంద్ ఝా కంపెనీ ఇతర సహ వ్యవస్థాపకులుగా ఉన్నారు. అయితే ఈ నలుగురిలో బిస్వాస్‌కు మాత్రమే కంపెనీలో 3.57 శాతం ఈక్విటీ వాటా ఉంది. సూరికి ఈక్విటీ లేదు జీతం కూడా లేని కారణంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.మరోవైపు ఇప్పటివరకు , రాఅస్త్రష్ట్రఏశీఇ, దీశ్రీబఎవ ఇతర కంపెనీల నుంచి 2015 నుండి దాదాపు 500 మిలియన్ డాలర్లను సేకరించింది. రిలయన్స్ కంపెనీలో 25.8 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉంది. ప్రైవేట్ మార్కెట్ డేటా ప్రొవైడర్ %ఐత్ఖుఎఇఅ% ప్రకారం, ప్రస్తుతం %ణబఅఓశీ%లో 19 శాతం యాజమాన్యంతో %+శీశీస్త్రశ్రీవ% రెండో అతిపెద్ద వాటాదారు. డంజో దాదాపు రూ.250 కోట్లు సమీకరించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# సింగపూర్ ట్రిప్‌కు ఐఆర్‌సీటీసీ బడ్జెట్ ప్యాకేజీ

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) తాజాగా సింగపూర్, మలేషియా టూర్‌ను ప్రకటించింది.
భారతదేశంలోని వారే కాకుండా ప్రపంచం నలుమూలలా ఉన్న పర్యాటకులు మలేషియా, సింగపూర్‌లను సందర్శించాలని అనుకుంటారు.
అయితే బడ్జెట్ కారణంగా ముందడుగు వేయలేకపోతారు.



యితే తాజాగా అందిన సమాచారం ప్రకారం ఐఆర్‌సీటీసీ సింపుల్ బడ్జెట్ ప్యాకేజీలో సింగపూర్, మలేషియాలలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ ప్యాకేజీలో ఆహారం పానీయాలకు సంబంధించిన అన్ని సదుపాయాలు ఉంటాయి. ఇదొక్కటే కాదు ఆయా ప్రాంతాల్లో పర్యటించేటప్పుడు ఇంగ్లీష్ గైడ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ప్యాకేజీలో పర్యాటకులను ముందుగా భారతదేశం నుండి విమానంలో సింగపూర్‌కు తీసుకువెళతారు. తరువాత అక్కడ టాక్సీ ఏర్పాటు చేస్తారు. విలాసవంతమైన హెూటల్‌లో బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తారు.ఐఆర్‌సీటీసీ ఈ టూర్ ప్యాకేజీకి ఎన్చాంటింగ్ సింగపూర్ అండ్ మలేషియా అని పేరు పెట్టింది. ఇది ఫ్లైట్ ప్యాకేజీ. ఈ ప్యాకేజీ 2023 నవంబర్ 20న, అలాగే 2023, డిసెంబర్ 4న ప్రయాణించేందుకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్యాకేజీలో 7 పగళ్లు, 6 రాత్రులు ఉంటాయి. ప్యాకేజీలో అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం వంటి సౌకర్యాలు లభిస్తాయి. భద్రతా ఏర్పాట్ల బాధ్యతను ఐఆర్‌సీటీసీ పర్యవేక్షిస్తుంది.ఈ ప్యాకేజీలో పర్యాటకులు కౌలాలంపూర్‌లోని బటు
గుహలు, పుత్రజయ సిటీ టూర్, కౌలాలంపూర్ సిటీ తదితర ప్రదేశాలను సందర్శించవచ్చు. సింగపూర్‌లో మెర్లియన్ పార్క్, సింగపూర్ ఫ్లైయర్, సెంటోసా ఐలాండ్ వంటి పలు ప్రదేశాలను సందర్శించే అవకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీలో ప్రయాణ బీమా కూడా ఉంది. ఇక టిక్కెట్ ఛార్జీల విషయానికొస్తే ఒక్కొక్కరు రూ.1,63,700 చెల్లించాలి. ఇద్దరు వ్యక్తుల ప్యాకేజీని బుక్ చేస్తే రూ. 1,34,950 చెల్లించాలి. రూ. 1,18,950తో ముగ్గురు వ్యక్తులు ఈ టూర్‌ని ఎంజాయ్ చేయవచ్చు.




## మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోండిలా..!

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటి. గర్భంలో నాలుగు వారాల తర్వాత గుండె పనిచేయడం ప్రారంభిస్తుంది. జీవితాంతం ఆగకుండా కొట్టుకుంటుంది.మనిషి గుండె రోజుకు దాదాపు లక్ష సార్లు కొట్టుకుంటుంది. గుండె సగటున ఒక వయోజన వ్యక్తి పిడికిలి పరిమాణం, దాదాపు 298 గ్రాముల బరువు కలిగి ఉంటుంది. ప్రతిరోజూ సుమారుగా 2000 గ్యాలన్ల రక్తాన్ని పంప్ చేస్తుంది. ధమనుల ద్వారా కణజాలాలకు, శరీరంలోని ఇతర భాగాలకు ఆక్సిజన్, పోషకాలతో కూడిన రక్తాన్ని అందించడం గుండె ప్రధాన విధి. గుండె శరీరంలో అత్యంత కష్టపడి పనిచేసే కండరాలుగా పరిగణించబడుతుంది.మన ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి 24 గంటలూ పనిచేసే మన గుండె ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నాయి. కార్డియాలజిస్ట్ డాక్టర్ దీపక్ సేథ్ ప్రకారం.. దేశంలో దాదాపు 23 శాతం మంది గుండెపోటు కారణంగా మరణిస్తున్నారు. చెడు అలవాట్లను మెరుగుపరచుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని అన్నారు.

**గుండె ఆరోగ్యానికి అవగాహన ముఖ్యం**

సుమారు 6 సంవత్సరాలు ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ దీపక్ సేథ్ గుండె జబ్బుల కారణాలు, నివారణ గురించి సవివరంగా తెలియజేశారు.

# డయాబెటిస్ సమస్యకు పరిష్కార మార్గాలు

డయాబెటిస్ అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెడుతోంది సమస్య. దేశంలో పెరుగుతున్న డయాబెటిస్ కేసుల కారణంగా, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారతదేశం ప్రపంచ మధుమేహ అడ్డాగా మారబోతుందని ఆందోళన చెందుతున్నారు. ఆహారపు అలవాట్లు మరియు వేగంగా మారుతున్న జీవనశైలి కారణంగా ప్రజలు ఈ సమస్యకు గురవుతున్నారు. ఈ సమస్య నుండి బయటపడాలంటే ముందు మన జీవన శైలిని మార్చాలి. అందులో భాగంగా ఆహారపు అలవాట్లను సరిదిద్దుకోవాలి. మధుమేహం హృదయ సంబంధ సమస్యలు, నరాల దెబ్బతినడం, మూత్రపిండాలు దెబ్బతినడం, పాదాలకు నష్టం, చర్మ వ్యాధులు, అంగస్తంభన, నిరాశ, దంత సమస్యలు మరిన్ని ప్రాణాంతక సమస్యలకు దారితీయవచ్చు.

పంచంలోని మొత్తం




మధుమేహ రోగులలో భారతదేశం 17% మంది ఉన్నారు. ఈ రోజుల్లో జీవనశైలిలో మార్పులు, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. ఈ సమస్యలలో మధుమేహం ఒకటి.డ్రై ఫ్రూట్స్ డయాబెటిస్ సమస్యలను కాస్త దూరం చేస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ మరియు విటమిన్ సి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మీరు దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే ఫలితం ఉంటుంది. ఎండుద్రాక్ష మధుమేహానికి చెక్ పెడుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. జీడిపప్పు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. యాంటీ డయాబెటిక్ కోసం ఇది పోరాడుతుంది. సో జీడిపప్పును తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదంపప్పును భోజనం తర్వాత లేదా రోజు ఉదయం తినడం మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. బాదం ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.పిస్తాలు బరువు తగ్గడానికి సహాయపడతాయి, ఎందుకంటే ఇది కడుపుని చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది, తద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. డయాబెటిక్ రోగి బరువును కాపాడుకోవడం చాలా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో, మీరు పిస్తాపప్పుల సహాయంతో మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు.ఎండిన మల్బరీలు తక్కువ చక్కెరను కలిగి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, విటమిన్ %దీ%, ఇనుము మరియు పొటాషియంపుష్కలంగా ఉంటాయి.



## యాపిల్ జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?

యాపిల్ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలిసిందే. రోజూ ఒక యాపిల్‌ను ఖాళీ కడుపుతో తింటే అనేక వ్యాధులు దూరం అవుతాయని నమ్ముతారు.

యాపిల్ తినడం ఎంత మేలు చేస్తుందో, దాని రసం (%ూజూజూశ్రీవ జీబఱఎవ దీవఅవటఈం%) ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుంది. శరీరానికి అవసరమైన పీచు, విటమిన్ సి, పొటాషియం, ఫాస్పరస్ వంటి అనేక పోషకాలు ఈ జ్యూస్‌లో లభిస్తాయి. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్ జ్యూస్ తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి ఈ రసం ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.యాపిల్ జ్యూస్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ జ్యూస్‌లో ఉండే ఫైబర్, పెక్టిన్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. కాబట్టి మీరు గుండె జబ్బులను నివారించవచ్చు.

**బరువును నియంత్రిస్తుంది**

బరువు తగ్గాలనుకునే వారికి యాపిల్ జ్యూస్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్న యాపిల్ జ్యూస్ తాగడం వల్ల మీ పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

# సెక్సీగా విస్ఫోటనం సృష్టించింది



యషిక ఆనంద్.. ఈ బ్యూటీ గురించి ఏమని చెప్పాలి ?, ఎంత అని చెప్పాలి ?, అందాల ఆరబోతలో మాస్టర్స్ చేసింది ఈ హాట్టేస్ట్ బ్యూటీ. సోషల్ మీడియాలో యషిక ఆనంద్ యువతకి స్పెషల్ క్రష్ గా మారిపోయింది. తన గ్లామర్ తో, హాట్ వీడియోస్ తో యషిక ఆనంద్ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. యషిక ఆనంద్ చేస్తున్న గ్లామర్ రచ్చ నెవర్ బిఫోర్ అనిపిస్తోంది. మొత్తానికి కుర్రాళ్లకు అందాల విందు వడ్డిస్తోంది. యషిక ఆనంద్ కి కోలీవుడ్ లో పెద్దగా విజయాలు లేవు. అయినప్పటికీ, ఆమె క్యూట్ లుక్స్, బొద్దుగా ఉండే అందాలతో కుర్రాళ్లని ఆకర్షించింది.

పైగా వయసు పెరిగే కొద్దీ యషిక ఆనంద్ ఆ హాట్ లుక్ ను కూడా అంతే ఎఫెక్టివ్ గా మైంటైన్ చేస్తోంది. కానీ, హీరోయిన్ గా మాత్రం రేసులో బాగా వెనుకబడిపోయింది. చిన్న రోల్స్ కి మాత్రమే పరిమితమైంది. ఆ మధ్యన యషిక ఆనంద్ ఓ తెలుగు చిత్రంలో కూడా మెరిసింది. మళ్ళీ టాలీవుడ్ లో యషిక ఆనంద్ ఆఫర్స్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. కానీ రావడం లేదు. మరి ఛాన్స్ ల కోసం కావొచ్చు. లేటెస్ట్ గా యషిక ఆనంద్ తన ఇన్స్టాగ్రామ్ లో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. చిలిపి ఫోజులతో యషిక ఆనంద్ తరచుగా అందాల రచ్చ చేస్తూ ఉంటుంది.కళ్ళు చెదిరేలా పరువాలు ఒలకబోస్తూ వివిధ కాస్ట్యూమ్స్ లో మెరుపులు మెరిపిస్తూ ఉంటుంది. పైగా యషిక ఆనంద్ బాగా బొద్దుగా మారిన సంగతి కూడా తెలిసిందే. అయినప్పటికీ సెక్సీగా యువతని సోషల్ మీడియాలో పిచ్చెక్కిస్తేనే ఉంది. తాజాగా యషిక ఆనంద్ కుర్రాళ్ళకి చెమటలు పట్టించేలా హాట్ డ్రెస్ లో తన ఎద సంపదతో విస్ఫోటనం సృష్టించింది. మరి యషిక ఆనంద్ అందాల ఫోటోల పై మీరు ఓ లుక్కేయండి.




# సల్మాన్ ఖాన్ టైగర్ 3 ఎప్పుడంటే

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ప్రాంఛైజీలో నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ సెట్ చేశాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే జోనర్‌లో వస్తున్న తాజా చిత్రం టైగర్ 3. మనీశ్ శర్మ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ భామ కత్రినాకైఫ్ హీరోయిన్‌గా నటిస్తోంది. షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటివరకున్న అప్‌డేట్. అయితే మేకర్స్ విడుదల తేదీ ఎప్పుడనేది మాత్రం సస్పెన్స్‌లో పెడుతూ వస్తున్నారు. కాగా టైగర్ 3 విడుదల తేదీపై త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారు.. వెయిట్ చేయండి.. అని ట్రేడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. పులి గాయపడింది.. అని ట్వీట్‌తో కొన్ని రోజుల క్రితం టైగర్ 3 అప్‌డేట్ అందించి అభిమానులను ఖుషీ చేశాడు సల్లూభాయ్. దేశభక్తి ప్రధాన ఇతివృత్తంతో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను హిందీతోపాటు

తెలుగు, తమిళ భాషల్లో కూడా విడుదల చేసేందుకు యశ్ రాజ్ ఫిలిం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలనాటి అందాల తార రేవతి చాలా కాలం తర్వాత మరోసారి స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో కలిసి సిల్వర్ స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది. టైగర్ ప్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వస్తున్న సినిమా కావడంతో టైగర్ 3పై అంచనాలు భారీగా ఉన్నాయి.

# అదరగొట్టనున్న దేవర యాక్షన్ సన్నివేశాలు



జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ దేవర. జనతా గారేజ్ తర్వాత కొరటాల శివ -జూనియర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. దేవరలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో (విలన్‌గా) నటిస్తున్నాడు.హైదరాబాద్ సమీపంలో వేసిన స్పెషల్ సెట్‌లో తారక్‌పై వచ్చే సోలో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని ఇప్పటికే ఓ అప్‌డేట్ బయటకు వచ్చింది. వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా సినిమా ఆలస్యం కాకుండా.. క్లైమాక్స్ పోర్షన్‌ను కొరటాల టీం ముందుగానే షూట్ చేస్తుందని నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఎన్టీఆర్‌పై వచ్చే అండర్‌వాటర్ సీక్వెన్స్‌ను ఈ సెట్‌లో చిత్రీకరిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా సినిమాటోగ్రాఫర్ రత్నవేలు దేవరకు సంబంధించిన కొత్త అప్‌డేట్‌ను అందించి.. మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు.

# సినిమాలన్నీ ఫ్లాఫ్.. ఆర్థిక ఇబ్బందులు: ఆలియా భట్

సైలెంట్ దూసుకొచ్చిన మీనాక్షి చౌదరి



ఇప్పుడు టాలీవుడ్ లో బిజీ హీరోయిన్ ఎవరంటే శ్రీలీల పేరే చెప్తారు. దాదాపు ఎనిమిది సినిమాలు ఆమె చేతిలో వున్నాయి. ఇప్పుడు ఈ రేసులోకి మరో హీరోయిన్.. మీనాక్షి చౌదరి కూడా దూసుకొస్తున్నారు. హిట్ 2, ఖిలాడీ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మీనాక్షి.. ఇప్పుడు టాప్ లోకి వెళ్లడానికి రెడీగా వుంది. మీనాక్షి చౌదరి చేతిలో ఇప్పుడు పెద్ద, మీడియం కలుపుకొని దాదాపు అరడజను చిత్రాలు వున్నాయి. మహేష్ బాబు గుంటూరు కారంలో హీరోయిన్ గా నటిస్తోంది మీనాక్షి. అలాగే విశ్వక్ సేన్ తో మెకానిక్ రాకీ సినిమా చేస్తోంది. ఇటీవలే ప్రారంభమైన దుల్కర్ సల్మాన్ పాన్-ఇండియన్ చిత్రం లక్కీ భాస్కర్‌లో కూడా ఆమెనే హీరోయిన్. వరుణ్ తేజ్ చేయబోతున్న పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'మట్కా' లో కథానాయికగా మీనాక్షిని తీసుకున్నారు. ఇలా క్రేజీ ఆఫర్స్ తో దూసుకుపోతున్న మీనాక్షికి ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చింది. విజయ్, వెంకట్ ప్రభు కాంబినేషన్ లో ఓ సినిమా రాబోతుంది. ఇందులో ఓ హీరోయిన్ గా మీనాక్షిని తీసుకున్నారు. ఇవి కాకుండా ఆమె చేతిలో కొన్ని బాలీవుడ్ ప్రాజెక్ట్స్ కూడా వున్నాయి. మొత్తానికి వరుస సినిమాలతో శ్రీలీల తర్వాత మరో బిజీ హీరోయిన్ గా మారింది మీనాక్షి.





# పారిస్‌లో మెరిసిన ఐశ్వర్యరాయ్

## ట్రెండీ లుక్‌లో ప్రత్యేక ఆకర్షణ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ బచ్చన్ ఫ్యాషన్ లుక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ సినీ వేడుకలోనైనా, ఫ్యాషన్ షోలోనైనా ఐష్ విభిన్న కాస్ట్యూమ్స్‌తో అలరిస్తుంటుంది. ఇక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, పారిస్ ఫ్యాషన్ వీక్ వంటి ప్రపంచ వేదికగా జరిగే ఫ్యాషన్ షోలకు కొత్త కళను తెస్తుంటుంది ఈ నీలి కళ్ల సుందరి. ఆయా వేడుకల్లో రెడ్ కార్పెట్‌పై అలా నడుచు కుంటూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ ఐష్ ఉంటాయి. తాజాగా ఐశ్వర్య పారిస్ ఫ్యాషన్ వీక్ లో సందడి చేసింది. ర్యాంప్‌పై క్యాట్‌వాక్‌తో హ్వాయలు పోయింది. ట్రెండీ లుక్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులకు కన్ను కొడుతూ, ఫ్లైయింగ్ కిస్‌తో ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన

ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఐశ్వర్యతో పాటు ఆమె మేన కోడలు నవ్య నవేలీ నంద కూడా పారిస్ ఫ్యాషన్ వీక్‌లో మెరిసింది. నవ్య మొదటిసారి ఈ షోలో పాల్గొంది. రెడ్ డ్రెస్‌లో ర్యాంప్‌పై వాక్ చేసి అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటోంది.